మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 11 జనవరి 2025 పేజీలు 8

## వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని లింగాల రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ అధ్యక్షులు అప్ప శివ ఆధ్వర్యంలో నల్లమల్ల ముద్దుబిడ్డ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శాసనసభ్యులు కి శుక్రవారం పూర్ణ కలశం తో వేద పండితులతో భాజా భజంత్రితో స్వాగతం పలుకుతూ ఆలయంలో స్వామివారికి అర్చన చేసినారు.పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ కమిటీ అధ్యక్షులు శాలువాతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడి పాల గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కటకం రఘురాం, సాయి నగర్ కాలనీ కౌన్సిలర్ శ్రీమతి సుంకరి నిర్మల బాలరాజు, ఆకుల వెంకటేష్, కో-ఆప్షన్ నెంబర్ ఖాదర్, తిరుపతయ్య గౌడ్, సుంకరి లింగం పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణకు అధిక ప్రాధాన్యతను ఇవ్వండి

- పర్యావరణకు హాని కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన పూర్తి బాధ్యత పరిశ్రమ యజామాన్యనిదే
- నవదుర్గ బిల్లెట్స్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీలో ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామ ప్రజలు టీఎన్జీవోస్‌ల సూచనలు
- సిఎస్ఆర్ నిదులు మోతీ ఘనపూర్ గ్రామ అభివృద్ధికే వినియోగించాలని ఎన్జీవోల విజ్ఞప్తి
- పరిశ్రమ కార్మికులతో పాటు గ్రామ ప్రజల కొరకు హెల్త్ క్యాంపులు చేపట్టాలని సూచన
- కార్యక్రమానికి హాజరైన జెయింట్ కలెక్టర్ మోహన్ రావు మైనింగ్ శాఖ అధికారులు
- ప్రజల అభిప్రాయాలను టీఎన్జీవో అభిప్రాయాలను రైతుల అభిప్రాయాలను ఉన్నత అధికారులకు నివేదిస్తామని జాయింట్ కలెక్టర్ వెల్లడి





**బాలానగర్ మేజర్ న్యూస్ :** కాలుష్య నియంత్రణకు పూర్తి బాధ్యత నవదుర్గ పరిశ్రమ యజమాన్యం తీసుకోవాలని పర్యావరణానికి హానికలు కాకుండా తగు చర్యలు తీసుకోవాలని మోతిఘునపూర్ గ్రామ ప్రజలతో పాటు టీఎన్జీవో లు పలు సూచనలు చేశారు పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల అభివృద్ధికి పరిశ్రమ ఎప్పుడూ ముందు ఉండాలని నవదుర్గ బిల్లెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాన్యాన్ని కోరారు. శుక్రవారం బాలనగర్ మండల పరిధిలోని మోతిఘూణపూర్ గ్రామ శివారులో ఉన్న నవదుర్గ బిల్లెట్స్ ఐరన్ కంపెనీలో ఉత్పత్తి విస్తరణ పెంచే ఉద్దేశంతో జిల్లా జాయింట్ కలెక్టర్, మోహన్ రావు మైనింగ్ శాఖ, ఇతర శాఖ అధికారుల సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పర్యావరణవేత్తలు, ఎన్జీవో సంస్థల ప్రతినిధులు, గ్రామస్తులు మాట్లాడుతూ.. పరిశ్రమ విస్తరణ చేపట్టడం స్వాగతిస్తున్నామని, లోకల్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. సుమారుగా 20, ఏళ్ల నుండి ఈ కంపెనీ నడుస్తుందని, ఇప్పుడు వారు ఉత్పత్తి పెంచుతున్నారని, ఊరి పెద్దలను కలుపుకొని ముందుకెళ్లాలన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాబ్లమ్ లేదని ? , మానవాళి అవసరాలను అర్థం చేసుకోవాలన్నారు. 2003 ముందు మా గ్రామానికి నిధులు లేవని, ఈ పరిశ్రమ స్థాపనతో తమకు అన్ని రకాలుగా సహకరిస్తున్నారని పేర్కొన్నారు. నవదుర్గ కంపెనీ యాజమాన్యం కరోనా టైమ్ లో ప్రతి ఇంటిని ఆడుకున్నదన్నారు. గ్రామంలో సేవ కార్యక్రమాలు చేశారని, భవిష్యత్తులో సవతి ప్రేమ చూపకుండా ఉండాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాలలో వాళ్ళు మార్కెటింగ్ చేస్తున్నారని, గ్రామాల మీద ప్రభావం పడుతుంది కాబట్టి ఉపాధి మార్గాలను కల్పించాలన్నారు. భూమి లోపల సరైన పద్ధతిలో ఇంకించి పరిరక్షించాల్సినటువంటి బాధ్యత ఇండస్ట్రీ మీద ఉందని గుర్తు చేశారు. వీరికి కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ గాని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు గాని అటవి పర్యావరణం మొక్కలను వీళ్ళు అధిక సంఖ్యలో పెంచుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా పలువురు సూచించారు , ఈ సందర్భంగా పరిశ్రమ పరిసర ప్రాంతంలో జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున మరియు స్థానిక ఎస్ఐ తిరుపాజీ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు , కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నందీశ్వర్ , మనోజ్ఞ ప్రతాప్ రెడ్డి , మాజీ సర్పంచులు మాలతి యాదిరెడ్డి మల్లేష్, కిషన్ నాయక్, ఫకీర్ భాష , షమీమ్ , నరసింహారెడ్డి , అరుణ్ కుమార్ రెడ్డి , స్థానిక తహాశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి , వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి దంపతులు

**- వనపర్తి వెంకటేశ్వర స్వామి, శ్రీ రంగాపురం రంగనాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా వనపర్తి జిల్లా లోని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి.. శుక్రవారం తెల్లవారుజా మున నుండి భక్తుల సందడితో ఆలయాలు కిటకిటలాడాలి వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం నుండి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి తుడి శారద దంపతులు వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి వారితో ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సుప్రసిద్ధ ఆలయమైన శ్రీ రంగాపురం మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో రంగనాయక స్వామిని ఎమ్మెల్యే దంపతులు దర్శించుకున్నారు ఆలయ అర్చకులు అధికారులు ఎమ్మెల్యే దంపతులకు ఘనంగా స్వాగతం పలికి వారితో ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఎమ్మెల్యే వెంట వనపర్తి పట్టణానికి శ్రీరంగాపురం మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



## కిరాణా, పతంగుల విక్రయాల దుకాణాలను తనిఖీ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** గాలి పతంగులకు ఉపయోగించే చైనా మాంజా ధారాలను ప్రభుత్వం నిషేధించడంతో అటవీ శాఖ అధికారులు శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని కిరాణం మరియు పతంగుల విక్రయాల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెక్షన్ అధికారి బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం చైనా మాంజాలను నిషేధించిందని చైనా మాంజాల వల్ల ప్రాణాపాయం పరిస్థితులు నెలకొంటాయని అందువల్ల ప్రభుత్వం మరియు మా పై అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని కిరాణం మరియు పతంగుల విక్రయాల దుకాణాలను తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. పెట్టి తనిఖీ కార్యక్రమాల్లో సెక్షన్ అధికారి బాలకృష్ణయ్య తో పాటు నరేంద్ర బీట్ ఆఫీసర్ ఆశ, రజిత, బాలరాజు, రవి, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నర్వ ఉన్నత పాఠశాలలో కలాం స్ఫూర్తి యాత్ర సమావేశం

**- మిస్సైల్ మ్యాన్‌గా పేరుగాంచిన మహానీయుడు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం**
**- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



**నర్వ మేజర్ న్యూస్:** అబ్దుల్ కలాం గారి స్ఫూర్తితో నిర్వహించబడుతున్న కలాం స్ఫూర్తి యాత్ర ఈ రోజు నర్వ ఉన్నత పాఠశాల కు చేరుకుంది. యువ పారిశ్రామికవేత్త మధులాష్ బాబు నేతృత్వంలో ఈ యాత్ర కొనసాగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా, ఆధునిక సాంకేతికతను నేరుగా పాఠశాలల విద్యార్థుల వద్దకు తీసుకువెళ్లి, వారికి ప్రేరణ కల్పించడమే దీని ఉద్దేశ్యం అని మధులాష్ బాబు తెలిపారు. భారత విద్యార్థులలో వైజ్ఞానిక ఆసక్తి ఆవిష్కరణలను ప్రేరేపించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చి, ప్రాక్టికల్ లెర్నింగ్ సంస్కృతిని పెంపొందించడం అని తెలియజేశారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరిలో సృజనాత్మకత, ఆసక్తి మరియు ఆవిష్కరణలను ప్రేరేపించడానికి కలాం స్ఫూర్తి యాత్ర వారు కృషి చేయటం అభినందనీయం అన్నారు. మన ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని మారుమూల గ్రామ విద్యార్థులు అందరికీ సైన్స్ పట్ల ఆసక్తి కలిగించాలని,భవిష్యత్తు లో గొప్ప శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నారు అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొంది అత్యున్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. పదోతరగతి విద్యార్థులు అందరూ 100 శాతం పాస్ అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లారెడ్డి,నర్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎం.ఈ.ఓ ఎన్. రామకృష్ణ,మధులాష్ బాబు - కలాం స్ఫూర్తి యాత్ర వ్యవస్థాపకుడు సీఈఓ శ్రీజ సోగల,అర్చన నాగపురి,ఎన్ అజయ్ రెడ్డి,దిలీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల

మిగతా 2లో

## ఆలయాల్లో పోటెత్తిన భక్తజనం

### - స్వామివారిని దర్శించుకున్న బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా. మన్నెంకొండ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అదేవిధంగా దేవరకద్ర మండల పరిధిలోని.చిన్న రాజమూర్ . మండల కేంద్రంలోని స్థానిక శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలోనీ భక్తులతో సందడి సందిడీగా నెలకొంది ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా విష్ణుమూర్తికి ప్రతిరూపమైన శ్రీ చెన్నకేశవ స్వామిని దర్శించుకున్నందుకు భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు వచ్చి పూజలు నిర్వహించారు ఆలయ సిబ్బంది ఆలయాన్ని రంగు రంగుల పుష్పాలతో అలంకరించి భక్తులకు ఉత్తరద్వారం ద్వారా దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ కార్యదర్శి దేవన్న మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, కె పీ ఆర్ యూత్ అధ్యక్షులు రాజు , మరియు భక్తులు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షణకు హిందువులు తరలివచ్చి విజయవంతం చేయండి

### - శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడిగా, పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న గిరి ప్రదక్షణకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి హిందువులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం తన చాంబర్ లో పాలకమండలి సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హిందువులను సంఘటితం చేసేందుకు గాను విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరి ప్రదక్షణకు దేవస్థాన ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టనున్నట్లు అని తెలిపారు.ఈ గిరి ప్రదక్షణతో శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ విశిష్టత రాష్ట్రవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతుందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల స్వామివారి పుణ్యక్షేత్ర విశిష్టత ప్రతి ఒక్కరికి తెలుస్తుందన్నారు.అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రతిష్ట రోజున శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో గిరి ప్రదక్షిణ నిర్వహించడం శుభ పరిణామన్నారు.ప్రతి పౌర్ణమి రోజున అరుణాచలంలో నిర్వహిస్తున్న గిరిప్రదక్షిణ లాగే ప్రతి అమావాస్యకు శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి హిందువులో ఆధ్యాత్మిక చింతన పెరిగేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.ప్రతి అమావాస్యకు నిర్వహించే గిరి ప్రదక్షణకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.శనివారం నిర్వహించే గిరి ప్రదక్షణకు తరలివచ్చే భక్త జనానికి భోజన ఏర్పాట్లు కూడా చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ గిరి ప్రదక్షణకు స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సీత దయాకర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్లు, మాజీ పాలకమండల సభ్యులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు ఉంద్యాల శేఖర్, బాదం వెంకటేశ్వర్లు, గౌని రాము, కమలాకర్, భాస్కరాచారి, నాగరాజు, వన్నాడ రాములు తదితరులు పాల్గొన్నారు.

## నర్వ ఉన్నత పాఠశాలలో కలాం స్ఫూర్తి యాత్ర సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షులు బిసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, జిల్లా నాయకులు నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, రవికుమార్, నర్సింలు, మండల గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నీలం మధు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవాలయం నందు వైకుంఠ ముక్కోటి ఏకాదశి ఉత్తరద్వారం దర్శనం మోక్ష- మార్గం సందర్భంగా శ్రీ రంగనాయక స్వామి టెంపుల్ కు విచ్చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ని మరియు నీలం మధు ముదిరాజ్ నీ కలిసి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీ హరి ని మరియు నీలం మధు ముదిరాజ్ ని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, కాంగ్రెస్ నాయకులు టైలర్ అంజి,పసుల రాజ వర్ధన్, పసుల వెంకటేష్ , సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తపోవన్ పాఠశాలలో ఘనంగా ముగ్గుల పోటీలు






**దేవరకద్ర మేజర్‌న్యూస్:** స్వామి వివేకానంద జయంతి మరియు మకర సంక్రాంతి సందర్భంగా తపోవన్ పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొత్తం 33 జట్లకు గాను ఉన్నత పాఠశాల విభాగంలో మొదటి బహుమతి ప్రియాంక .టీమ్ కు, రెండవ బహుమతి జనని ..టీమ్ కు, తృతీయ బహుమతి అక్షర .టీమ్ కు వచ్చాయి. మాధ్యమిక పాఠశాల విభాగంలో మొదటి బహుమతి సాయి మహిత.. టీమ్ కు, రెండవ బహుమతి యశ్వితాక్షిణి..టీమ్ కు వచ్చాయి. ప్రాథమిక పాఠశాల విభాగంలో మొదటి బహుమతి రేణుక ..టీమ్ కు, రెండవ బహుమతి సుష్మిత. టీమ్ కు, వచ్చాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి మరియు మిగతా పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య నర్సింహులు , అమీర్, అమర్నాథ్, అనురాధ, ఉమ, అపర్ణ, సబీహా, పావని, స్వప్న, శిరీష, భార్గవి, గౌతమి, కరిష్మా, రీతు, మనీషా, కనీస్, స్వర్ణలత, మౌనిక పాల్గొన్నారు...అదేవిధంగా మరియు కౌకుంట్ల మండల్.. పోల్లైట్ హై స్కూల్ పాఠశాలలో కూడా. కూడా ముగ్గుల ఫోటోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

### - మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్, ఎస్సై నవీద్





**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుండే వ్యవసాయ రంగంపై విద్యార్థులకు పూర్తి అవగాహన ఉండాలని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్, ఎస్సై నవీద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సంగమ ప్రాథమికోన్నత ఇంగ్లీష్ మీడియ పాఠశాలలో , కరస్పాండెంట్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వ్యవసాయ అధికారి, ఎస్సై, ఎంఈఓ,ఎంపీఓ ,ఆదర్శ రైతులు ,ముఖ్య నాయకుల పాల్గొన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులు రైతులుగా మారి పలు రకాల వేషధారణలో అందరిని ఆకట్టుకున్ని పాఠశాలలో రైతు బజార్ ఏర్పాటు చేశారు. రైతులు పంట సాగు మొదల నుంచి పంట కొత, మార్కెట్ కు తీసుకెళ్లే వరకు రైతన్నలు పడే కష్టాన్ని, శ్రమను రైతులు పండించే వివిధ రకాల పంటలు ,ఆహార ఉత్పత్తులు వారు ఉపయోగించే పనిముట్లు , వరి నాటు వేసే విధానము, ఆధునిక వ్యవసాయం ఆవశ్యకతను పలు రకాల కూరగాయలు, పండ్లు,ప్రదర్శన, మరియు ప్రాజెక్టుల రూపాల్లో తయారుచేసి ప్రదర్శనలు విచ్చేసిన అతిథులకు, అధికారులకు విద్యార్థులు క్లుప్తంగా వివరించారు. పాఠశాలలో రైతు బజార్ ను సందర్శించి విద్యార్థులు రైతులుగా మారి వేషధారణలతో అందరిని ఆకట్టుకోవడంతో పలు ప్రదర్శనలతో ఆశ్చర్యానికి లోనై , సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్, ఎస్సై నవీద్, పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్, మాజీ జడ్పీటీసీ అంజనమ్మ పాటిల్, పాఠశాలప్రధానోపాధ్యాయురాలు సన,ఎంపీఓ విజయలక్ష్మి, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు గురుప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అశోక్ గౌడ్,మాజీ సర్పంచ్ రాధమహదేవ్, అమర్ కుమార్ దీక్షిత్,మాజీ వైస్ ఎంపిపి ఎస్ పాటిల్,మాజీ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య, మల్లారెడ్డి, మారెప్ప, నీలకంఠ,చంద్రప్ప, భీమ శంకర్, భీమ్, హన్మంతు,చెన్నయ్య గౌడ్,మహేష్, నల్లే నర్సప్ప, రాఘవేంద్ర, సంజీవ్ ,బసన్న గౌడ, ఎఎస్ఐ సురేందర్,పాఠశాల ఉపాధ్యాయ బృందం,పోలీస్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

### - ప్రత్యేక పూజలు చేసిన యువ నాయకులు సంతోష్ నాయక్





**రాజాపూర్, మేజర్‌న్యూస్:** రాజాపూర్ మండలం సింగమ్మగూడ గ్రామపంచాయతీ అంజమ్మ తాండలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని ఉత్తర ద్వారం నుంచి దర్శనం చేసుకుని తరించారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు మోహన్ నాయక్ తనయుడు, బీఆర్ఎస్ యువ నాయకులు సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు, స్వామి వారి దర్శన అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పాఠశాలలను సందర్శించిన ఎంపీడీఓ



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కారుకొండ, ఇప్పటూరు గ్రామాలలో పాఠశాలలను, గ్రామపంచాయతీ రికార్డులను శుక్రవారం ఎంపీడీఓ జయరాం నాయక్ పరిశీలించారు.కారకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను, ఇప్పటూరు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఇప్పటూరు గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు.ఈకార్యక్రమంలో కారుకొండ పంచాయతీ కార్యదర్శి రాజు, ఇప్పటూరు పంచాయతీ కార్యదర్శి కల్పన,ఆయా గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఆరాధ్య ఎంపిక



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ సెకండియర్ విద్యార్థిని ఆరాధ్య జాతీయ స్థాయిలో జరిగే బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రెసిడెంట్ కుడుముల కిషోర్ రెడ్డి విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. జాతీయస్థాయికి ఆరాధ్య ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈనెల జనవరి17,18 తేదీల్లో మహారాష్ట్రలోని నాగ్ పూర్ లో జరిగే పోటీలలో విజయం సాధించాలన్నారు, బాల్ బ్యాట్మెంటన్ క్రీడలో రాణించే విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటామని బాల్ బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షులు కిషోర్ రెడ్డి పేర్కొన్నారు, జాతీయ స్థాయిలో ఆరాధ్య ను ఎంపిక చేసిన రాష్ట్ర అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేనయ్య, సదానందం గౌడ్, రమాకాంత్, మల్లేష్, రాజేష్, భీమేష్, లక్ష్మీకాంత్ సాగర్, జుబేర్, బాలరాజ్, పరశురాం, లక్ష్మయ్య, నర్సింహులు, హైమద్ తదితరులు ఉన్నారు.

## మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యమని కల్వకుర్తి మహిత హాస్పిటల్ కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ యశోద తెలిపారు. శుక్రవారం మహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కల్వకుర్తి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో దాదాపుగా 252 మందికి వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, క్రిటికల్ కేర్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది షేక్ ఏజాస్, కిరణ్ హాస్పిటల్ సిబ్బంది, ప్రేమ్, అజహర్, శివ, నరేష్, కర్ణాకర్, సాయి, హరి, తులసిరామ్, సాయి కృష్ణ, నాను, గీత , మేరీ, దామిని, గ్రామ మాజీ సర్పంచ్ లు సోమ్లా నాయక్, ఆర్, రాజు, మాజీ వార్డు సభ్యులు గుండియా నాయక్, లక్ష్మణ్ నాయక్, సక్రు నాయక్, తదితరులు ఉన్నారు.

## ఇంటి పన్నులను సకాలంలో వసూలు చేయాలి

### - మునిసిపల్ కమిషనర్ నరేష్ బాబు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఇంటి పన్నులను అధికారులు సకాలంలో వసూలు చేసి పట్టణాభివృద్ధికి సహకరించాలని మునిసిపల్ కమిషనర్ నరేష్ బాబు అన్నారు. శుక్రవారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో ని మునిసిపల్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ఇంటి పన్నులు వసూలు చేయడానికి కొన్ని టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులు ఇంటి పనులను సకాలంలో వసూలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా పట్టణంలోని దుకాణాలకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ తీసుకొని వారిని గుర్తించి లైసెన్స్ తీసుకునేలా చూడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ అబ్దుల్ సలాం, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి తోపాటు సీనియర్ అసిస్టెంట్ లు మరియు జూనియర్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలి

- ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచే ఆలోచన మానుకోవాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని అమలు చేయాలి
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ లాను తక్షణమే అమలు చేయాలని, భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకి యూత్ డిక్లరేషన్ పేరుతో ఐదు హామీలను ఇవ్వడం జరిగింది ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని జాబ్ క్యాలెండర్ ద్వారా నియమకాలు చేపడతామని నిరుద్యోగ భృతి 4000 అందిస్తామని అన్నారు. ఇప్పటివరకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు అని వారు గుర్తు చేశారు .తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని వారు కాంగ్రెస్ సర్కార్ ని డిమాండ్ చేశారు .అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచే ప్రతిపాదన చేస్తున్నది దీంతో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా తీవ్రమైన అన్యాయం జరుగుతుందనీ. మండిపడ్డారు పది సంవత్సరాల నుండి నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవి విరమణ వయస్సును పెంచాలనే ప్రతిపాదన ఉప సంహరించుకోవాలి నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత సమస్యలు పరిష్కారం చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## లక్ష్యసాధనయే భవిష్యత్తుకు మూలాధారం : స్ఫూర్తి ప్రోగ్రాంలో పల్లె శ్రీనివాసులు, జి సి డి ఓ సుబ్బలక్ష్మి



**అమరచింత, మేజర్‌న్యూస్:** విద్యార్థులందరూ లక్ష్యసాధనతో చదువులను శ్రద్ధతో చదివినట్లయితే భవిష్య త్తుకు మూలాధార మౌతుందని స్ఫూర్తి ప్రోగ్రాం లో భాగంగా శుక్రవారం అమరచింత మండల కేంద్రం లోని కేజీబీవీలో విద్యార్థులకు పల్లె శ్రీనివాసులు అవగాహన కల్పించారు. కేజీబీవీలో జరిగిన స్ఫూర్తి ప్రోగ్రాంలో జిసిడివో. సుబ్బలక్ష్మి, పల్లె శ్రీనివాసులు పాల్గొని విద్యార్థులకు ఉన్నత చదువులను చదువుకోవడానికి భవిష్యత్తు నిర్ణయాలను తీసుకొని లక్ష్యసాధనతో చదువుకోవాలని విద్యార్థులకు సూచిం చారు. విద్యార్థులందరూ ఇతరులపై ఆధారపడకుండా చదువుకోవాలని వారు సూచించారు. వి ద్యార్థులం దరూ యోగ, ధ్యానం ద్వారా ఏకాగ్రత పెంచుకోవాలని విద్యార్థులకు కోరారు. మారుతున్న కాలానుగుణంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులందరూ మంచిగా చదువుకోవాలని పల్లె శ్రీనివాసులు సూచించారు. ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ విద్యార్థు లందరూ చక్కటి ప్రణాళికను చేసుకొని వార్షిక పరీక్షలకు తయారు కావాలని సుబ్బలక్ష్మి విద్యార్థులకు సూచించారు. విద్యార్థులందరూ తాము ఎంచుకున్న లక్ష్యాన్ని అధికమించి ఎన్ని అడ్డంకులు వచ్చిన మంచిగా చదువుకొని ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ. కవిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో దోపిడి ఉన్నంతకాలం ఎర్రజెండా సజీవం

### - సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సమాజంలో దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా సజీవంగా ఉంటుందని పట్టణ సిపిఐ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం వనపర్తి లక్ష్మీనరసింహ కాలనీలో సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశంలో పేరు మారని ఒకే పార్టీ సిపిఐ మాత్రమే ఉన్నారు. దేశంలో ఉన్న తక్కిన పార్టీల పేర్లన్నీ రూపాంతరం చెందాయన్నారు. ప్రధాన పార్టీలు జన సంఘం రూపాంతరం చెంది బిజెపిగా మారిందని, జాతీయ కాంగ్రెస్ రూపాంతరం చెంది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ గా మారిందన్నారు. ఉత్తరప్రదేశ్ కాన్పూర్ లో 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ వన్నెల తర్వాత కూడా సిపిఐ పేరుతోనే కొనసాగటం విశేషం అన్నారు. అధికారం లేకపోయినా రాజీ లేకుండా ప్రజల పక్షాన పోరాడుతూ వస్తోందన్నారు. సిపిఐ దేశ స్వాతంత్రం కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం, నైజాం కు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిందన్నారు. ఈ పోరాటంలో 4500 మంది కామ్రేడ్లు అమరులయ్యారన్నారు. కార్మికులు కర్షకులు తాడిత పీడిత ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐ లో చేరి ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. పోరాటం లేనిదే ఏ మార్పు జరగదు అన్నారు. రైతు రుణమాఫీ ఉచిత కరెంటు పింఛన్లు పక్కా ఇండ్లు ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవన్నీ సిపిఐ పోరాటం వల్లే వచ్చాయన్నారు. సిపిఐ లో చేరి హక్కుల కోసం పోరాడాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ, నాయకులు ఎత్తం మహేష్,చందు, భూమిక, చిన్నకుర్మయ్య, సునీత, ప్రవళిక, నాగమ్మ, అశోక్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు : ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం.



**కోస్గి మేజర్ న్యూస్:** విద్యార్థులకు చదువులలో ఆసక్తి ఉన్నపటికీ పరీక్షలు అనగానే మానసిక ఒత్తిడి ఎక్కువగా పెడుగుతుందని, ఈ తరుణంలో విద్యార్థులు ఆందోళనకు గురి కాకుండా మానసిక దృఢత్వంతో ప్రశాంతంగా పరీక్షలకు ముందునుంచే సంసిద్ధపరచాలని అందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం అన్నారు. శుక్రవారం స్థానిక పంచాక్షరి ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులకు మానసిక నైపుణ్యాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ప్రధాన శిక్షకులుగా పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్,అంతర్జాల వినియోగంలో అధిక సమయం గడిపే పిల్లలలో మానసిక ఒత్తిడి పెరిగి మానసిక రుగ్మతలు అధికమవుతున్నయని అన్నారు.పిల్లలు ఆధునిక కాలంలో వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత పడాలని, పిల్లల ఎదుగుదలకు కేవలం చదువు ఒక్కటే ముఖ్యం కాదని, చదువుతో పాటు మానసిక శక్తి సామర్థ్యాలను పెంచేందుకు మానసిక నైపుణ్యాలను ప్రేరేపించాలని తెలిపారు.విద్యార్థులలో పెరుగుతున్న మానసిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత అవగాహన సదస్సులు,హెల్ప్ లైన్ కార్యక్రమాలు అందుబాటులో వుంటాయని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుతున్న సమయంలో లోపాలు సరిచేసుకొని ఆసక్తితో ప్రశాంతంగా పరీక్షలు రాసేలా ఈ హెల్ప్ లైన్ ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థుల మనోబలాన్ని పెంచి సానుకూల దృక్పథంతో ప్రణాళికా పద్ధతులు పాటించి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసేలా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తల్లిదండ్రుల కొరకు పేరెంటింగ్ పద్ధతులు కూడా ఉపయోగ పడతాయని ఈ అవకాశాన్ని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కరీం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెంపొందించేందుకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మెమోరీ కాంటెస్ట్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. పిల్లలలో వినోదంతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రపంచ రికార్డు సాధించిన ప్రముఖ అంతర్జాతీయ మేజీషియన్ రామకృష్ణ ఇంద్రజాల ప్రదర్శన అత్యంత ఆనందాన్ని ఆహ్లాదాన్ని కలిగించే విధంగా కొనసాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులాద్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుల కృషి చేయాలి



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** విద్యార్థుల మంచి భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అడ్డాకుల ఉన్నత పాఠశాల హెచ్ఎం జ్యోతి అన్నారు. శుక్రవారం అడ్డాకుల ఉన్నత పాఠశాలలో జిల్లా బీటీఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. రానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మంచిగా పరీక్షలు వ్రాసేటందుకు ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాడంబాల శంకర్,జాయింట్ సెక్రెటరీ ఎం విజయకుమార్, టిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుర్రు నారాయణ భూదేవి, లత, కేదారేశ్వరీ రాములు, రాఘవ పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని శుక్రవారం నాడు సాంప్రదాయ బద్దంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా ఉత్తర ద్వారా దర్శనం కార్యక్రమాన్ని నిర్వహించారు ఆలయంలో ఉదయం ఐదు గంటలకే పూజలు ప్రారంభమయ్యాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు గావించారు స్వామివారిని ప్రధాన ఆలయం నుండి పల్లకిలో ఉత్తర ద్వారం నుండి తీసుకొని వచ్చి కొట్టాయి ప్రాంగణంలో పూజార్లచే పూజలు గావించారు పూజారులు పారాయణం చేశారు పూజారులు బిజినపల్లి వెంకటరమణచార్యులు శ్రీధర్ కుమార్ రంగాచార్యులు పవన్ కుమార్ రంగనాథచార్యులు కొల్లూరు కృష్ణమాచార్యులు జూనియర్ అసిస్టెంట్ నగేష్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





















**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ అలర్మెల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం నాడు భక్తులకు స్వామి వారి ఉత్తర ద్వారం దర్శనం,పల్లకి సేవ, ధనుర్మాస ప్రత్యేక పూజలు శుక్రవారం నాడు తెల్లవారుజామున 5 గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజ చార్యులు,ఆలయ కార్యనిర్వాహణాధికారి సిహెచ్ రంగారావు తెలిపారు.శుక్రవారం నాడు తెల్లవారుజామున 5 గంటలకు స్వామివారి పల్లకి సేవ,ఆలయ చుట్టూ మాడవీధుల గుండా భక్తులతో సామూహికంగా నిర్వహించిన్నట్లు తెలిపారు.అనంతరం ఉత్తర ద్వారా ప్రవేశం భక్తులకు దర్శనం,గోదాదేవి అమ్మవారి పాశుర పఠనం,ధనుర్మాస ప్రత్యేక పూజలు,స్వామి అమ్మవార్లకు ప్రత్యేక నైవేద్యాల నివేదన, నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం భక్తులందరికీ తీర్చప్రసాదాల వితరణ చేసినట్లు తెలిపారు.ఉదయం నుండి రాత్రి వరకు ప్రసాదాలు వితరణ చేశారు.వివిధ ప్రాంతాల నుండి భక్తులు స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకుని వెళ్ళారని తెలిపారు.ఈ కార్యక్రమం లో అర్చకులు జయంత్, శుక్లా, అరవింద్,చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణం సుభాష్ నగర్ కాలనీలోని శ్రీ లక్ష్మి పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ కల్వ మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించారు. వేకువ జామున నుండే స్వామివారికి ప్రాతకాల పూజలు,108 కళశాలతో కుంభాభిషేకం నిర్వహించారు, ఉదయం 6 గంటల నుండే ఉత్తర ద్వారం గుండా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు, స్వామివారిని దర్శించుకునేందుకు తెల్లవారుజామునుండే ఆలయంలో భక్తులు పోటెత్తారు, ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ కల్వ మనోహర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వామివారి పల్లకి సేవ నిర్వహించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో సత్యం, గోవర్ధన్, హరికృష్ణ, రామ్ రెడ్డి, కృష్ణయ్య, కల్వ రమేష్, శ్రీను, నరేందర్ రెడ్డి, హరి కాంత్ రెడ్డి, రాహుల్, భక్తులు తదితరులు ఉన్నారు.

**లింగాల,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలో ఎంతో ప్రశస్థిగల శ్రీ కోదండరామచంద్రస్వామి పురాతన దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను శుక్రవారం వేడుకలను వైభవంగా నిర్వహించారు. ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు ఉత్తర ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించి స్వామి వారిని, అమ్మవారిని, దేవతామూర్తులను దర్శించుకుని పూజలు చేశారు. వేకువ జామునే రంగనాథ స్వామి గోదాదేవి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి పల్లకిలో ఆలయం చుట్టూ భాజా భజంత్రీలతో ప్రదర్శన నిర్వహించి ఉత్తర ద్వారం గుండా ఆలయంలోకి తీసుకొని వచ్చారు. ఉదయం గోదాదేవి అమ్మవారి తిరువరాధన, తిరుప్పావై, భక్తులచే విష్ణు సహస్రనామ పారాయణం సామూహిక సంకీర్తనలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పండితులు పూజారి దారూరి రామాచార్యులు సంప్రదాయరీతిలో శాస్త్రృక్తంగా వైభవంగా పూజలు చేశారు. ధనుర్మాస పూజలో పాల్గొన్న భక్తుల కుటుంబ సభ్యులతో గోదా సహిత రంగమన్నార్ అష్టోత్తర నామావళితో పుష్పార్చన చేశారు.భక్తులకు వైకుంఠ ఏకాదశి విశిష్టతను ఆయన వివరించారు. స్వామి వాళ్లకు నివేదించిన ప్రత్యేక తీర్థ ప్రసాదాలను భక్తులకు వితరణ చేశారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది.

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** వైకుంఠ తొలి ఏకాదశి సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని భక్త మార్కండేయ పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సిపిఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన డాక్టర్ అనురాధను పద్మశాలి మహిళా సంఘం నేతలు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు డాక్టర్ అనురాధ బహుమతులు అందజేశారు.

**ఐజ మేజర్ న్యూస్ :** శుక్రవారం న ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ఉన్న సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం అయిజ మండలం ఉత్తనూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ ధన్వంతరి వెంకటేశ్వర దేవస్థానం సన్నిధిలో గుడి కమిటీ వారు స్వామివారికి ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గుడి కమిటీ వారు మాట్లాడుతూ ముక్కోటి వైకుంఠ ఏకాదశి హిందువులకు ఆచరించే అత్యంత పవిత్రమైన ఏకాదశి , ఆరోజున వైకుంఠ ద్వారం లేదా స్వర్గ ద్వారాలు తెరుచుకుంటాయని నమ్ముతారు కాబట్టి ఈ వైకుంఠ ఏకాదశి హిందువులకు అత్యంత పవిత్రమైనదిగా, కావున భక్తాదులు పిల్లాపాపలతో, కుటుంబ సభ్యులతో సమేతంగా ఉపవాసం ఉంటూ ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉత్తనూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బంధుమిత్రులతో, పిల్ల పాపలతో సమేతంగా వచ్చి స్వామివారిని దర్శించుకోవడం వల్ల భక్తాదులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని గుడి కమిటీ సభ్యులు అన్నారు.అనంతరం భక్తాదులు శ్రీశ్రీశ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదలను తీసుకొని స్వామివారికి ముక్కలు చెల్లించుకున్నారు.

**అమరచింత, మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలోని బీసీ కాలనీలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకుని భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర ఆలయంలో తెల్లవారుజామున నుంచి ఆలయంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి పంచామృతంతో పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు అఖిల్ ఆచార్య ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు. పట్టణంలోని మహిళా భక్తులు ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకుని పూజలను నిర్వహించారు. ఆలయంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి యొక్క కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో అగ్నిహోమా పూజలలో జన్ను నాగరాజు దంపతులు, తిరుమల గణేష్ దంపతులు, తిరుమల ప్రవీణ్ దంపతులు, గొల్ల రాజశేఖర్ దంపతులు అగ్నిహోమా పూజలను నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కి మహా మంగళహారతులతో పూజలను నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం మోక్షదాయకమని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిరహాకులు పారుపల్లి చింతన్న, పొబ్బతి వెంకటస్వామి, బండారి శ్రీకాంత్, రంగు మనోహర్ లు పాల్గొన్నారు.

**లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బాసు హనుమంతు నాయుడు**

**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు జన్మదిన,వైకుంఠ ఏకాదశి సందర్భంగా గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలో వెలిసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వారం ద్వార దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామివారి ఆశీస్సులను పొందారు. అనంతరం,ఆలయ కమిటీ సభ్యులు బాసు శ్యామల, హనుమంతు నాయుడుని శాలువాతో ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర క్యాలెండర్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గ ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.నా జన్మదిన సందర్భంగా ఉత్తర ద్వార స్వామీ వారిని దర్శనం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారన్నారు.సూర్యుడు ధనుర్మాసంలో ఉత్తరాయణంలోకి అడుగు పెట్టడానికి ముందు వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశి అని ముక్కోటి ఏకాదశి అని మోక్షద ఏకాదశి అని అంటారు. బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు. ఈ వైకుంఠ ఏకాదశి విశిష్టత గురించి విష్ణు పురాణంలో ఉంది. శుక్రవారం దేవాలయంలో స్వామివారి దర్శించుకోవడం అది కూడా ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం అత్యంత ఫలవంతం అని నమ్మకం అని అన్నారు.ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** స్థానిక పళ్ళ లో వెలసిన పాండవుల మనువడు జనమేజయ రాజ ప్రతిష్టిత 4800 సంవత్సరాల పురాతన అనంత శయన స్వామి ఆలయం లో వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ఉదయం 5 గంటలకు అనంత శయన స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపాద కులకర్ణి నేత్రుత్వం లో స్వామి వారి మూల విగ్రహానికి అభిషేకం నిర్వహించి, పల్లకి సేవ ద్వారా ఉత్తర ద్వారం చేరుకుని అక్కడ రఘుప్రేమాచార్ వారి ఆధ్వర్యంలో సుప్రభాత సేవ నిర్వహించి ఉత్తర ద్వారా గుండా ఆలయం లోపలికి చేరుకొని అనంత శయన స్వామి వారి ని దర్శించుకున్నారు. ఉదయం నుండి భక్తులు పట్టణం నుండే కాకుండా కర్ణాటక, హైదరాబాద్ లాంటి వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున ఆలయానికి తరలి స్వామి ని దర్శించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘుప్రేమాచార్ జోషి, శ్రీపాద కులకర్ణి, నర్సింహాచార్, శ్రీధర్ రావు, శేషు, ప్రసాద్, ప్రకాష్, వెంకటేష్,వెంకు శాస్త్రి,వేణు,కంసన్ పల్లి రఘునాథ్,ప్రహల్లాద్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పాఠశాలలో ముగ్గుల పోటీ బొమ్మల కొలువులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ పాఠశాలలో రంగవల్లులు, బొమ్మల కొలువు ఏర్పాటు చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. స్థానిక సిద్ధార్థ మోడల్ స్కూల్, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు వేసిన ముగ్గులు , బొమ్మల కొలువులు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం శివ ప్రసాద్, సువర్ణ, అనూష, ఉపాధ్యాయ సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల కలర్స్ తో కళాత్మకమైన ముగ్గులు వేయడం జరిగింది. సంక్రాంతి పండుగ, ముత్యాల ముగ్గుల ప్రాముఖ్యత గురించి ప్రిన్సిపాల్ రామిరెడ్డి విద్యార్థులకు వివరించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినీలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు,సదానందం గౌడు , మల్లేష్, భీమేష్, శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.



**అమరచింత, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని దేశాయి ప్రకాష్ రెడి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలోని దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి అధ్యక్షుడు సయ్యద్ కలాంపాషా నేతృత్వంలో ఈ ముగ్గుల పోటీలలో విద్యార్థినీలు పాల్గొని రంగురంగుల ముగ్గులను వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం కళావతమ్మ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా సంస్కృతి సాంప్రదాయాలను చాటే విధంగా విద్యార్థులు చక్కగా రంగురంగుల ముగ్గుల వేశారని అభినందించారు. క్రీడలతోపాటు చదువులలో మంచిగా చదువుకోవాలని ఈమె కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మమ్మ, శ్రావణి, ఆనందలక్ష్మి, జ్యోతి, వరలక్ష్మి, శ్రీలత, మాసుంబీ తదితరులు పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో విద్యార్థులకు అదేవిధంగా ఉపాధ్యాయురాలకు సంక్రాంతి సందర్భంగా ముందస్తు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో విద్యార్థుల విభాగంలో మొదటి బహుమతి సోను రాథోడ్, షారుణ్ ద్వితీయ బహుమతి స్నేహ,చైతన్య మరియు ఉపాధ్యాయురాల విభాగంలో మొదటి బహుమతి సాయిలీల,ఉమ,ద్వితీయ బహుమతి లక్ష్మి, శివలీల,ప్రోత్సాహక బహుమతి భ్రమరాంబికా, నే హారిక, ఈశ్వర్,తరుణ్ పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు శేషమ్మ, కరస్పాండెంట్ సాయిలీల,ప్రిన్సిపాల్ బాలప్ప ఉపాధ్యాయులు అమీనా,హెచ్.నర్సింహా, తులసి,సురేష్‌తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ టౌన్ మేజర్ న్యూస్:** మహ బూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ్ పిజిఅండ్ కంప్యూ టర్‌సైన్స్ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించు కుని ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తనలో ఉన్న కళలను ప్రదర్శిస్తూ ముగ్గుల పోటీలలో పాల్గొని సాంప్రదాయ ముగ్గుల తో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కళాశాల కోశాధికారి అరుణ్ కుమార్ రెడ్డి, ఎంబీఏ కళాశాల హెచ్.ఓ.డి డాక్టర్ జాయిస్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ప్రారంభమైన 68వ ఎస్ జి ఎఫ్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు

### - గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి - టీఎస్.ఎం.ఎఫ్.సి చైర్మన్ ఉబేద్ ఉల్లా కొత్వాల్







**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** 68వ ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ అండర్ 17 బాల బాలికల ఛాంపియన్షిప్ పోటీలు శుక్రవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబేద్ ఉల్ల కొత్వాల్, మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ హాజరయ్యారు ఈ సందర్భంగా చైర్మన్ మహమ్మద్ ఉబేద్ ఉల్ల కొత్వాల్ మాట్లాడుతూ క్రీడాకారులు గెల్పోవటములను సమానంగా స్వీకరించాలని తనలో ఉన్న నైపుణ్యాలను కనబరిచి విజేతలు నిలవాలని సూచించారు. జిల్లాకు దేశ నలుమూలల నుండి హాజరైన క్రీడాకారులను జిల్లాకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం మహబూబ్ నగర్ స్కూల్ గేమ్స్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ శారద మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి 37 బాలుర జట్లు 36 బాలికల జట్లు హాజరైనట్లు పేర్కొన్నారు. బాలురకు టీమ్రీస్ బాయ్స్ వన్ టూ త్రీ, బాలికలకు టీమ్రీస్ గర్ల్స్ వన్ టూ త్రీ పాఠశాలలో వసతి గ్రహాలు, ప్రభుత్వ మోడల్ బేసిక్ పాఠశాలలో భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోటీలు నాలుగు రోజులపాటు ఫ్లడ్లైట్ల మధ్య మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు అడ్వకేట్ ఎన్ పీ వెంకటేష్, ఉపాధ్యక్షులు అడ్వకేట్ మక్సుద్దీన్ అహ్మద్ జాకీర్, ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, మహబూబ్ నగర్ డి వై ఎస్ ఓ శ్రీనివాస్, మహబూబ్ నగర్ హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ కుమార్, జియావుద్దీన్, హ్యాండ్ బాగ్ సీనియర్ క్రీడాకారులు అనిల్ కుమార్, మహమ్మద్ నసీర్, మొహెబ్ ఉర్ రహమాన్ ఖాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వకంగా క్రీడలలో యువత రాణించాలి

### - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత






**మల్దకల్ మేజర్ న్యూస్:** గద్వాల నియోజ కవర్గం మల ్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్, పాల్వాయి గ్రామా లలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌లను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ ప్రారంభించారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడ నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని , భవిష్యత్తులో ఇలా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి గద్వాల ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరవాయి కృష్ణారెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెదొడ్డి రామకృష్ణ, ధరూర్ రవి, పులిపాటి వెంకటేష్, జగదీష్, ఎల్కూర్ నర్సింహులు, తిమ్మప్ప,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్,మాజీ సర్పంచ్ దాసన్న,అయ్యప్ప, హైదర్ సాబ్,అజార్,మధు,విజయ్,వెంకటేష్, వినోద్,రాము,రాజేష్, నర్సింహులు,జగదీష్,రవి పాల్గొన్నారు.

## హాకీ టోర్నమెంటుకి ఎంపికైన హాకీ క్రీడాకారుడిని అభినందన

### - రాష్ట్ర హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బోలెమోని కుమార్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** శుక్రవారం రోజు వనపర్తి పట్టణ స్థానిక బ్రిలియ%శీ%ట్ పాఠశాలలో విద్యార్థి జి. దినేష్ సాగర్ స్కూల్ గేమ్స్ అండర్ 19 లో జాతీయ స్థాయి లో ఎంపికైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బోలెమోని కుమార్ అభిన%శీ%ది%శీ%చారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న పాఠశాల యాజమాన్యానీ అలాగే హాకీ క్రీడను రోజువారీ దినచర్య లో పాటిస్తూ హాకీ రంగంలో రాణిస్తున్న విద్యార్థి దినేష్ సాగర్ జార?ండ్ జరిగే జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్ పాల్గొంటారని తెలిపారు . క్రీడలకు శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుని అభిన%శీ%ది%శీ%చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ , వెంకటేష్ యాదవ్, ఫణి భూషణ్, రాఘవేందర్, బాలకృష్ణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## భక్త మార్కండేయ శివాలయంలో పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయ ఆవరణలో పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో 35 మంది పద్మశాలి మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ సతీమణి సీబీఎం ట్రస్టు చైర్మన్ చిక్కుడు అనురాధ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పారిజాతం, శారద న్యాయనిర్ణేతలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గత 15 సంవత్సరాలుగా మహిళ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి పొందిన దాసు శైలజ కి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బహుమతి ఇవ్వడం జరిగిందని. అలాగే ద్వితీయ బహుమతి గుజ్జరి రేవతికి శివాలయ కమిటీ , మూడవ బహుమతి వనం కవిత కి గుజ్జరి వజ్రమ్మ , నాలుగవ బహుమతి భీమనపల్లి కవితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజ రెడ్డి, కౌన్సిలర్ సునీత రెడ్డి, పద్మశాలి మహిళ సంఘం అధ్యక్షురాలు దాసుపత్రి శకుంతల, గుర్రం హైమావతి, కోట కిషోర్, ధనరాజ్, రాములు, గంజి నిర్మల, కోట ప్రశాంతి, ఇమ్మడి రాజేశ్వరి, కుకుడాల నారాయణమ్మ, దాసు జంగమ్మ, క్యామ తిరుపతమ్మ, వర్కాల బాలకిష్టమ్మలు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముగ్గుల పోటీలు




**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా శుక్రవారం ముందస్తుగా ప్రధానోపాధ్యాయులు డీ శేఖర్ అధ్వర్యంలో పాఠశాల ఆవరణలో 3,4,5 తరగతి విద్యార్థులకు ముగ్గులు,పతంగుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఆనంతరం సంస్కృతి సాంప్రదాయల తెలుగు పండుగ సంక్రాంతి విశిష్టత విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ. శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, అస్మానిషాత్, శ్రావణి, పాఠశాల సిబ్బంది సోఫీ, శివమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసాగించడం ప్రభుత్వానికి తగదు



**కోస్గిమేజర్ న్యూస్:** ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు రైతులకు ఋణ మాఫీ తో పాటు రైతు భరోసాను పూర్తి స్థాయి లో అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాలెం ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కోస్గి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కింద ఎలక్షన్ లో ఇచ్చిన హామీ ప్రకారం15వేలు రూపాయలు ఇవ్వాలని ప్రస్తుతం ప్రభుత్వ పెద్దలు 12 వేలు ఇస్తామని చెప్పడం రైతులను మోసాగించడమేనని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా రూ 15 వేల రూపాయలు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతర పార్టీల రైతులు కొత్త ట్రాన్స్ ఫార్మరాల కోసం దరఖాస్తులు చేసుకున్న రైతుల అర్జీలను పట్టించుకోవడం లేదని, కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెప్పిన వ్యక్తులకు మాత్రమే ట్రాన్ ఫార్మర్లు ఇస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన రైతులకే ట్రాన్స్ ఫార్మర్లు ఇవ్వడం దారుణమన్నారు.రైతుల విషయంలో పార్టీలను చూడరాదని ఇతర పార్టీలలో కూడా రైతులు ఉంటారని అంత మాత్రానికే రైతులను విడదీయరాదని అన్నారు. ముఖ్యమంత్రి ప్రతినిత్యం వహిస్తున్న నియోజకవర్గంలో కూడా ఒకరికి ఒక న్యాయం మరొకరికి ఇంకో న్యాయంలా మారిందని అన్నారు.ప్రతి రైతు కు కొత్త ట్రాన్స్ ఫార్మర్లు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నుండి డిమాండ్ చేశారు.గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్ కోటకొండ రాము, మాజీ మండల అధ్యక్షుడు సిబి వెంకటేష్ ,బీడీల శ్రీకాంత్,పద్మ, శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్,రమేష్,శీను తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన దారమోని గణేష్



**కల్వకుర్తి మేజర్న్యూస్:** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాదులోని ఆమె నివాసంలో శుక్రవారం కల్వకుర్తి బిఆర్ఎస్వీఅధ్యక్షులు దారమోని గణేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలపై చర్చించినట్లు గణేష్ తెలిపారు. ఆయన వెంట జాగృతి జిల్లా నాయకులు అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

## రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - బిజెపి మండల అధ్యక్షుడు సంజీవ్ గౌడ్



**దామరగిద్ద.మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని బిజెపి మండల అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ అన్నారురైతులకు2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఆశ చూపి ఎన్నో కొర్రీలు పెట్టీ నేటి వరకు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ చేయలేదని అన్నారు.అలాగే పంట పెట్టుబడికి రైతు భరోసా కింద ఎకరాకు 15 వెలు ఇస్తామని చెప్పి ఒక ఏడాది రైతు భరోసా ఎగ్గొట్టి ఇప్పుడు ఎకరాకు 12 వేలు మాత్రమే ఇస్తామని చావు కబురు చల్లగా చెప్పారని విమర్శించారు.మొదట వరి ధాన్యానికి బోనస్ 5వందలు ఇస్తామని తరువాత కేవలం సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ అంటు ఈ ప్రభుత్వం తిరకాసు పెట్టిందని అయినా నేటికీ బోనస్ డబ్బులు రైతు ఖాతాలో జమచేయక పోవడం చూస్తే ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. అనంతరం తహసీల్దార్ జయరాములు కు వినతి పత్రం అందదజేశారు కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు గోపాలరావు వెంకటయ్య మో నెష్ వెంకటప్ప కనగడ్డ ,నాభి తది తరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు



**నవాబుపేట్ మేజర్ న్యూస్: మండల** కేంద్రంనికి చెందిన మాందువాద రామచంద్రయ్య అనే వ్యక్తి మద్యం సేవించి తన మోటార్ సైకిల్ నడుపుతుండగా నవాబుపేట్ ఎస్ఐ విక్రమ్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహించగా నవాబుపేట్ లో దొరికినాడు,శుక్రవారం మాందువాద రామచంద్రయ్యను ఎస్ఐ విక్రమ్ ఆదేశాల మేరకు రాజు గౌడ్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ మహబూబ్ నగర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్ శశిధర్ ముందు ప్రవేశపెట్టగా2 రోజుల జైలు శిక్ష 5000వేలు జరిమానా విధించగా రామచంద్రయ్య 5000 రూపాయలు జరిమానా కట్టనందున మరొక1రోజు అదనంగా జైలుశిక్ష విధించి మొత్తం 3 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## పీయూ ఫార్మసీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్ : సోమేశ్వర్‌ను అభినందించిన వీసీ ఆచార్య జి ఎన్ శ్రీనివాస్






**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో ఫార్మసీ కళాశాల లో అధ్యాపకునిగా పనిచేస్తున్న కోమటి సోమేశ్వర్ బీజు పట్నాయక్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ ఎం ఈ.బానోజీ రావు పర్యవేక్షణలో ఫార్ములేషన్ డెవలప్మెంట్, ఆప్టిమైజేషన్ అండ్ క్యారెక్టరిజషన్ ఆఫ్ గ్యాస్ట్రో -రిటేంటివ్ డ్రగ్ డెలివరీ సిస్టం ఆఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్ (తయారు చేసిన మైక్రో బేలూన్స్ -డ్రగ్ సరఫరా లో సమర్థవంతంగా పనిచేస్తాయి) అనే అంశం పై పీహెచ్డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వీసీ ఆచార్య శ్రీనివాస్ మాట్లాడుతూ ,నూతన టెక్నాలజీ (క్వాలిటీ బై డిజైన్ )ని ఉపయోగించుకొని తయారు చేసిన మైక్రో బాలూన్స్ వైద్య రంగంలో ముఖ్య భూమిక వహిస్తాయని, గ్యాస్ట్రో సంబంధిత, సైకోలాజికల్ సంబంధిత, ఆత్మనూన్యత, బీపీ ల నియంత్రణ లో వాడే మందుల సరఫరా లో సమర్థవంతంగా డ్రగ్ డెలివరీ కి దోహదపడతాయని,ఫార్మసీ లో పీహెచ్డీ చేసిన వారికీ దేశ విదేశాలలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కుటుంబ నేపథ్యం చేనేత కుటుంబంలో జన్మించిన సోమేశ్వర్ కోమటి తల్లిదండ్రులు వెల్కమ్ టైలర్ యాదగిరి మరియు అరుణ. ఈయన స్వస్థలము నల్గొండ. సోమేశ్వర్ 1 నుంచి 10వ తరగతి వరకు నల్గొండ లో ఆల్ఫా పబ్లిక్ స్కూల్ ప్రాథమిక పాఠశాలలో చదివారు. బి ఫార్మసీ నలంద ఫార్మసీ కాలేజీ లో పూర్తి చేశారు. ఎం ఫార్మసీ కాకతీయ యూనివర్సిటీ పరిధిలో కె ఎల్ ఆర్ కాలేజీ లో పూర్తి చేశారు. బీజు పట్నాయక్ యూనివర్సిటీ, ఒడిస్సా లో పిహెచ్డి పూర్తి చేశారు. అంతర్జాతీయ కాన్ఫరెన్స్ లో బెస్ట్ పోస్టర్ అవార్డు సాధించారు. ఈయన చేసిన పరిశోధనా పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. జాతీయ సేవ పథకం ప్రోగ్రాం అధికారిగా, న్యూ పీజీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ గా సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,విభాగాధిపతి డా ప్రభాకర్ రెడ్డి ,డా రవికాంత్, డా శిలాస్, డా ఈశ్వర్ కుమార్, డా రవి కుమార్, డా శ్రీధర్ రెడ్డి, డా సుదర్శన్ రెడ్డి, డా పర్వతాలు,డా వెంకటేష్, స్వాతి, రామ్మోహన్, సురేష్,తదితరులు సోమేశ్వర్ ను అభినందించారు.

## ఆశా వర్కర్లకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలి : సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆశా వర్కర్లకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు అన్నారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆశ వర్కర్లందరూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు, ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు, గత సంవత్సరం ఎన్నికల ముందు 15 రోజులు సమ్మె చేశారని సందర్భంగా గుర్తు చేశారు, అనేక రూపాల్లో జరిగినటువంటి ఆందోళనల సందర్భంగా ఆరోగ్య శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సమయపాలన లేకుండా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల ఆరోగ్యాలు కాపాడటం కోసం పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నెలకు 18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు, అనంతరం సమస్యలతో కూడినటువంటి వినతిపత్రాన్ని అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మెల్యే తిరుపతి వెళ్ళినందున కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆనంద్ కుమార్ కు అందజేశారు, ధర్నాకు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుశురాములు, బహుజన నాయకులు కానుగుల జంగయ్య పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న, జిల్లా నాయకురాలు రాఫికా సుల్తానా, చంద్రకళ, నర్మదా, సుభద్ర,వసంత, అనిత, ఇందిరా, వివిధ మండలాలకు చెందిన సుజాత, విమల, మాధవి, కవిత, అనిత, అలివేలు, గౌరీ, నాగమణి ,గీతా తదితరులు ఉన్నారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సాధారణ నైపుణ్య పరీక్ష



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం బింగి దొడ్డి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో బింగి దొడ్డి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా విద్యార్థిని విద్యార్థినిలకు జనరల్ నాలెడ్జ్ పరీక్ష నిర్వహించడం జరిగింది. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్వామి వివేకానంద సమాజానికి ప్రజలకి మరియు ముఖ్యంగా యువకులకు మంచి సందేశాలు ఆ రోజుల్లోనే ఇవ్వడం జరిగింది. అవి ఏమిటి అంటే ఆధునికత వైపు పరుగులు పెడుతున్న నేటి యువతరం ఆధునికత అంటే నైతిక ఆధ్యాత్మిక సామాజిక స్పృహ అనే విలువల పట్ల తిరస్కరభావం కాదని తెలుసుకుని తరుణం ఆసన్నమైంది అని అలాగే భారతదేశ సాంస్కృతిక సాంప్రదాయాలను తెలుసుకునీ భారతజాతి నిండు గౌరవాన్ని కాపాడుకోవాలన్న తపనతో ప్రతికూల ప్రాబల్యాలకు లోను కాకుండా శక్తిని ఉత్సాహాన్ని దేశభక్తిని ఆత్మవిశ్వాసాన్ని రగులుకొల్పి మార్గదర్శనం చేసే వ్యక్తి స్వామి వివేకానంద అని ఆనాడు స్వామి వివేకానంద ఇలాగైతే కష్టపడ్డాడో ఈరోజు యువత అలా కష్టపడాలని అన్నారు. ఆయన గురించి వారు ఇచ్చిన సందేశం గురించి తెలుసుకోవాలన్న తపనతో యువతలో నానాటికి పెరగడం ఆనందాన్ని కలిగిస్తుంది. ఈ సమాజానికి స్వామి వివేకానంద విశాలమైన ఉదర ఆశయాలు సార్వజనిన అంగీకారాన్ని పొందడమే కాక మానవజాతి మనుగడకు కావాల్సిన అత్యవసర సందేశంగా మారాయి, ఆత్మవిశ్వాసం కలిగి ఉండండి మహోన్నత విశ్వాసాల నుండే మహత్తర కార్యాలు సాధించబడతాయి. సహనం లేని వ్యక్తి ఎన్నటికీ విజయం పొందలేడు అని ఇలా ఎన్నో ఆ గొప్ప మహా మేధావి ఈ ప్రపంచానికి ఎన్నో తెలియజేశాడు అని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ రామేశ్వర్ దాస్,ఉపాధ్యాయులు బాలకృష్ణ ,గోవర్ధన్, కృష్ణ, యదేశ్వరి, వందన మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గురుకుల ప్రవేశ పరీక్ష కు దరఖాస్తు చేసుకోండి : గురుకుల పాఠశాల గ్రంథపాలకులు వి.ప్రేమ్ కుమార్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలలో గ్రంథాలయ పాలకులుగా పనిచేస్తున్న వీ ప్రేమ్ కుమార్ శుక్రవారం అయిజలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న గురుకులలో 5 వ తరగతి మరియు 6వ తరగతి నుంచి 9వ తరగతి మిగిలిన సీట్ల కు ప్రవేశ పరీక్ష ను నిర్వహిస్తున్నాం అని గురుకులాల ప్రవేశ పరీక్ష కన్వీనర్ అలుగు వర్షిణి ఐఏఎస్ ఒక ప్రకటన విడుదల చేశారు అని అన్నారు. కావున తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల గద్వాల్ ప్రిన్సిపాల్ కాశపొగు రాజు ఆదేశాల మేరకు మన ఐజ పట్టణం మరియు మండలంలో అర్హత గల పిల్లల తల్లితండ్రులు తమ పిల్లల అప్లికేషన్ ను ఫిబ్రవరి ఒకటవ తేదీ లోపు గురుకుల వెబ్ సైట్ లో ఆన్లైన్ దరఖాస్తు చేయగలరు అని గద్వాల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల గ్రంథపాలకుడు వి. ప్రేమ్ కుమార్ తెలిపారు. ప్రవేశ పరీక్ష తేదీ ఫిబ్రవరి 23 న ఉంటుంది,ఎంపిక అయినా విద్యార్థులకి నాణ్యమైన ఉచితం విద్య, భోజన వసతి,దుస్తులు మరియు ఆంగ్ల విద్య అందిస్తామని అయన అన్నారు.

## రైతులకు రైతు భరోసా 15వేల రూపాయలు చెల్లించాలి

### - నమ్మి ఓటేసిన పాపానికి రైతులు మోసపోయారు

### - రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తహసిల్దార్‌కి వినతి పత్రం



**నర్వ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నర్వ మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రైతు భరోసా ఎకరానికి 15000 చెల్లించాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ముందు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతులకు ఇచ్చిన హామీ ప్రతి ఏడాదికి ఎకరాకు 15000 వేలు పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పి ఇప్పుడు 12000 వేలకు కుదిరించడం రైతులను నిలువుగా మోసం చేస్తున్నారు అని అన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ చేతిలో మోసపోతున్న రైతన్ననేనని కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం పార్టీ అని మరోసారి రుజువైనది అని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని ఈ ప్రభుత్వం నమ్మి ఓటేసిన పాపానికి మోసానికి పాల్పడిన కాంగ్రెస్ ను రైతన్నలు ఈ కాంగ్రెస్ తీరు రైతాంగానికి పూర్తి వ్యతిరేకమని ఈ రైతులకు బి ఆర్ ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తాసిల్దార్ మల్లారెడ్డికి వినతి పత్రము అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు మండల నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసినారు.

## మిషన్‌భగీరథ ట్యాంక్ పనులను పరిశీలించిన పుర చైర్మన్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో కాసిం ట్యాంకు వద్ద అమృత్ 2.0 లో భాగంగా మిషన్ భగీరథ ట్యాంక్ పనులను శుక్రవారం పుర చైర్మన్ సత్యం పర్యవేక్షించి కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. ఆయన వెంట పుర వైస్ చైర్మన్, నాయకులు రాఘవేందర్ గౌడ్, తహర్ అలీ, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలి.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీ రెడ్డి విజేందర్ రెడ్డి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీ రెడ్డి విజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులు క్రీడల పై ఆసక్తి చూపాలని సూచించారు, క్రీడలతో మానసిక ఉల్లాసం, శరీర ధృఢత్వం పెంపొందుతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్‌ను కలిసిన మాజీ సర్పంచ్ నరేష్ నాయక్



**చారకొండ, మేజర్‌న్యూస్:** ఇటీవల ప్రభుత్వం చారకొండ మండల కేంద్రానికి చెందిన చారకొండ వెంకటేష్ ను రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడుగా నియమించింది. శుక్రవారం హైదరాబాద్ లో చారకొండ వెంకటేష్ ను మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఆంగోత్ నరేష్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చారకొండ మండలానికి విద్యారంగంలో అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## గుర్తు తెలియని శవం లభ్యం: రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి

**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సవాయిగూడెం ఫారెస్ట్ ఏరియాలో గుర్తుతెలియని శవం లభ్యమైనట్లు వనపర్తి రూరల్ పోలీసులు తెలిపారు. వనపర్తి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సవాయిగూడెం సవాయిగూడెం గ్రామ శివారులో గల కొత్త ప్లేట్ ఫారెస్ట్ ఏరియాలో ఒక గుర్తు తెలియని మగ శవం వయసు అందాజగ 40 నుండి 50 సంవత్సరాలు ఉండి, ఊడుగ చెట్టుకు ఆ వ్యక్తి ధరించిన తెల్ల పంచ అంచుతో చెట్టుకు ఉరి వేసుకున్నట్లు అనిపిస్తున్నది. శవం పూర్తిగా కుళ్ళిపోయి, తెల్ల చుక్క(%+u ఝుంప్త్రఅశీఅ¯ఖఅశ్రీశీతీ ఝతీని% ) కలిగి ఉన్నది. నడుముకు ఎర్రని మొలతాడు కలదు.%జుూూా% కంపెనీకి చెందిన బ్రౌన్ కలర్ ఫుల్ డ్రాయర్, జేబులో సున్నపు డబ్బా మరియు పొగాకు కలిగిన తెల్ల ప్లాస్టిక్ కవర్ కలదు. శవం పక్కన బ్లూ కలర్ షట్టర్(చలి కోటు) మరియు తెల్లని పంచ మరియు నల్లని అద్దాలు పడి ఉన్నవి. ఇతను అందాజుగా 30 నుండి 40 రోజుల మధ్యలో చనిపోయినట్లుగా ఉండి, ఇట్టి శవము అనుమాదాస్పద స్థితిలో ఉన్నది. ఇట్టి గుర్తు తెలియని మగ మనిషి శవమును ఎవరైనా గుర్తిస్తే వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ %ూ× :8712670613,జ× ఝఖఝజూఖతీప్త్రం%:8712670611, సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి క్యాలెండర్ ఆవిష్కరణ



**మల్దకల్ మేజర్ న్యూస్:** మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర తిమ్మప్ప స్వామి 2025 సంబంధించిన నూతన క్యాలెండర్ ఇద్దరు దాతలు ముద్రించి దేవాలయానికి అందజేశారు. హైదరాబాద్ చెందిన 7 హిల్స్ ప్రింటర్స్ వారు మల్దకల్ గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ బాలాజీ ఫ్లవర్ డెకరేషన్ వారు రెండు క్యాలెండర్లను దేవాలయానికి ఇవ్వగా దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, దేవాదాయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల విద్యాధికారి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులమ్మ గద్వాల జిల్లా ఐజ మండలంలో శ్రీ చైతన్య స్కూల్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శుక్రవారం రోజున మండల విద్యాధికారి రాములు మరియు మండల ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ లచే నూతన క్యాలెండర్ను ప్రారంభించడం జరిగింది. అనంతరం మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రైవేట్ పాఠశాలలో అన్ని మౌలిక వసతులను విద్యా నియమాలకు అనుగుణంగా అనుసరిస్తూ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని నూతన క్యాలెండర్లో ఉన్న సెలవులను వివిధ పరీక్షలను నిర్వహిస్తూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల కరస్పాండెంట్ ఆర్ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయులు సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత



**మల్దకల్ మేజర్ న్యూస్:** నూతన సంవత్సరం 2025 సూర్య దినపత్రిక క్యాలెండర్ ను జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, బిజ్వారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై. శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ సత్యం,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్వాల రాజశేఖర్ రెడ్డి, పెద్దొడ్డి రామకృష్ణ, అయ్యప్ప, నాగరాజు, రంజిత్ కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, రాజు కుమార్, కృష్ణయ్య యాదవ్, రాములు,రాజేష్ నాయకులు కార్యకర్తలు, పాఠకులు ఉన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చినరాజమూరు గ్రామంలో. జికెఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోన రాజశేఖర్. సూర్య తెలుగు దినపత్రిక. క్యాలెండర్ను ఆవిష్కరణ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ. నిజాన్ని నిర్భయంగా రాసేది ప్రజల సమస్యలను. వెలికి తీసేది. తెలుగు దినపత్రిక అని. ప్రజల సమస్యల కోసం నిరంతరం. పోరాటం చేస్తూ జర్నలిస్టు వృత్తి చాలా గొప్పది. వారు కొని యాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్‌లో సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో సగర సంఘం కార్యాలయ భవనం లో సగర సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా అధ్యక్షుడు గట్టు శీను అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మహేష్, మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శీలా హాజరయ్యారు. అనంతరం సంఘం సభ్యుల సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీను మాట్లాడుతూ 2025 సంవత్సరం లో సంఘం బలోపేతానికి అందరం కలిసికట్టుగా కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సగర సంఘం గౌరవ అధ్యక్షులు అల్లం రాములు, నాగర్‌కర్నూల్ టౌన్ అధ్యక్షులు బాలన్న, కొమ్ముల శ్రీను,చంద్ర నారాయణ, సూరంపల్లి సుధాకర్ ,అరుణ్ కుమార్ ,బాలు సాగర్, శ్రీనివాసులు సాగర్, బాబు, తిరుపతయ్య, వెంకటేష్ తదితర సగర బంధువులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని హనుమాన్లగడ్డ కాలనీలో ప్రీమియర్ లీగ్ సీజన్ -2 క్రికెట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి టోర్నీ విజేతగా గెలిచిన వారికి 15 వేలు రన్నర్ జట్టుకు 10 వేలు మూడో బహుమతిగా 5000 రూపాయలు మెమొంటోల్లు అందజేయున్నట్లు కార్యనిర్వాహకులు తెలిపారు యువత క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ రాష్ట్రస్థాయి కి ఎదగాలని గ్రామ ప్రముఖులు తెలిపారు.

## పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయను...

## - మండల బిజెపి నూతన అధ్యక్షులు సంద వెంకటేష్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలబీజేపీ పార్టీ అధ్యక్షునిగా రెండోసారి ఎంపిక చేసిన సందర్భంగా పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు వనపర్తి మండల బిజెపి నూతన అధ్యక్షులు సంద వెంకటేష్ తెలిపారు.. గత సంవత్సర కాలంలో పార్టీ అప్పజెప్పిన పార్టీ బాధ్యతలను పాటిస్తూ సభ్యత్వ నమోదును అదేవిధంగా క్రియాశీల సభ్యులలో అత్యధిక సభ్యత్వాలు చేసి మండలంలోని 40 బూత్ లలో మెజారిటీ గా పూర్తిచేసిన తర్వాత ఇప్పుడు నూతన మండల అధ్యక్షునిగా మళ్లీ నన్ను ఎంపిక చేయడం సంతోషదాయకం, తనపై పార్టీ పెట్టిన నమ్మకానికి పార్టీని ఇంటింటికి చేర్చే బాధ్యత నాపై ఉందని రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేస్తానని తెలియజేస్తూ మరో మారు తనను మండల అధ్యక్షునిగా అవకాశమిచ్చిన జిల్లా పార్టీ అధ్యక్షులు %఑% నారాయణ కోర్ కమిటీ సభ్యులకు రాష్ట్ర నాయకులు సబ్బిరెడ్డివెంకట్ రెడ్డి మెంటపల్లె పురుషోత్తం రెడ్డి లోకనాథ్ రెడ్డి రామన్న వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మండల ఇన్చార్జి పెద్దిరాజు కు నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తున్నని తెలిపారు.

## పేట గురు స్వామి కాంట్రాక్టర్ కృష్ణ శబరీమాలకు ప్రయాణం



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట పట్టణానికి చెందిన గురు స్వామి కాంట్రాక్టర్ కృష్ణా స్వామితోపాటు అయ్యప్ప స్వాములు శుక్రవారం శబరిమలైకు బయలు దేరారు. 41 రోజుల కఠిన నియమాలను పాటించి ఎంతో భక్తి శ్రద్ధలతో దీక్షల అనంతరం స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజనిర్వహించిఅనంతరం స్వాములకు ఇరుముడి కట్టారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో శబరికి తరలివెళ్లారు.

## కార్యకర్తలను అభినందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శ్రీ రంగనాయక స్వామి వారిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సకుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.వైకుంఠ ఉత్తర ద్వారము దర్శనం అనంతరం శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ఇంట్లో ఏర్పాటు చేసిన టిఫిన్ కార్యక్రమం ముగించుకుని ఎమ్మెల్యే మేఘా రెడ్డి శ్రీరంగాపూర్ మండలంలో ఆనాడు తన గెలుపు కోసం కృషి చేసిన మేఘన్న యువసేన కార్యకర్తలను ఒకసారి దగ్గరికి పిలుచుకొని వారితో సంభాషించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మండల కాంగ్రెస్ నాయకులు సయ్యద్ వహీద్, టైలర్ అంజి, పసుల రాజవర్ధన్, పసుల వెంకటేష్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## చైనా మంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు : జిల్లా ఎస్పీ

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పరిధిలో చైనా మాంజ పై నిషేధం విధించడం జరిగిందని, జిల్లాలో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రకటనతో తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా నారాయణపేట పట్టణంలో శుక్రవారం దేవాయాలు భక్తులతో కిటకిటలాడాయి.స్థానిక పళ్ళ లో వెలసిన పాండవుల మనువడు జనమేజయ రాజ ప్రతిష్టిత 4800 సంవత్సరాల పురాతన అనంత శయన స్వామి ఆలయం లో వైభవం గా వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ఉదయం 5 గంటలకు అనంత శయన స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపాద కులకర్ణి నేత్రుత్వం లో స్వామి వారి మూల విగ్రహా నికి అభిషేకం నిర్వహించి, పల్లకి సేవ ద్వారా ఉత్తర ద్వారం చేరుకుని అక్కడ రఘుప్రేమాచార్ వారి ఆధ్వర్యంలో సుప్రభాత సేవ నిర్వహించి ఉత్తర ద్వారా గుండా ఆలయం లోపలికి చేరుకొని అనంత శయన స్వామి వారి ని దర్శించుకు న్నారు. ఉదయం నుండి భక్తులు పట్టణం నుండే కాకుండా కర్ణాటక, హైదరా బాద్ లాంటి వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున ఆలయా నికి తరలి వచ్చి స్వామి ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘుప్రేమాచార్ జోషి, శ్రీపాద కులకర్ణి, నర్సింహాచార్, శ్రీధర్ రావు, శేషు, ప్రసాద్, ప్రకాష్, వెంక టేష్,వెంకుశాస్త్రి,వేణు,కంసన్ పల్లి రఘునాథ్,ప్రహల్లాద్ తదితరులు పాల్గొన్నారు.



**గుండుమాల్ మేజర్ న్యూస్:** పరమ పవిత్రం వైకుంఠ ఏకాదశి పర్వదినం,వైకుంఠ ద్వార దర్శనం సర్వదా శుభదాయకం గుండుమాల్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి సురేష్ రెడ్డి గారు ఈ రోజు వికారాబాద్ జిల్లాలోని అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో శ్రీవారి ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆయన గుండుమాల్ మండల మరియు కొడంగల్ నియోజిక ప్రజలు సుఖసంతషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నానని అయన అన్నారు ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ వి విజయ్ కుమార్ ఉన్నారు.

## ఉత్తర ద్వారం గుండా జనార్ధన స్వామి దర్శనం



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలో వెలసిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి విష్ణుమూర్తి అవతారంలో ఉన్న జనార్ధన స్వామిని ఉత్తర ద్వారం గుండా మక్తల్ పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామిని దర్శించుకున్నారు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉత్తర ద్వారం గుండా జనార్ధన స్వామి దర్శనాన్ని గత పది సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ ఫోన్ కాల్ తో మోసపోయిన వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** సైబర్ ఫోన్ కాల్ తో మోసపోయిన వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని నరసింగయపల్లి గ్రామానికి చెందిన డ్రైవరచెన్నకేశవులు కు నవంబర్ 26వ తేదీ రోజు ఒక వ్యక్తి ఫోన్ చేసి దని ఆఫ్ ద్వారా మాట్లాడుతున్న మీ అకౌంట్లో మూడు లక్షల 55000 వేల రూపాయలుమంజూరు అయ్యిందని ఈ రూపాయలు మీ అకౌంట్ లో రావడానికి ఇన్సూరెన్స్ జీఎస్టీ టీడీఎస్ చెల్లిస్తే మీకు డబ్బులు వస్తాయని ఫోన్ ద్వారా తెలపడంతో డ్రైవర్ చెన్నకేశవులు నమ్మి 35 వేల రూపాయలు పంపించాడు ఫోన్ కాల్ నుండి ఇంకా ఎక్కువ డబ్బులు పంపించాలని అడగడంతో అనుమానం వచ్చి ఫోన్లో తిరిగి మాట్లాడగా అవతలి ఫోను స్విచ్ ఆఫ్ అయింది దీంతో మోసపోయారని గుర్తించి శుక్రవారం నాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

## రేపు గోపన్ పల్లిలో ఉచిత మెడికల్ క్యాంపు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 12 తేదీన ఉదయం 10 గంటలకు క్రీశే: సందయ్య నారాయణరెడ్డి రుకునమ్మ. జ్ఞాపకార్థమై గ్రామంలో మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పాల్గొంటారని , ఈ క్యాంపులో బి.పి. షుగరు , జనరల్ చేకప్ చేసి ఉచిత మందులు ఇవ్వడం జరుగుతుంది అని గ్రామంలో ఉన్న ప్రజలందరూ ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# ఆశాలకు ఫిక్స్ వేతనం 18000 రూ!! చెల్లించాలి

### - తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి. వెంకట్రాంరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం తెలంగాణ శాసనసభ్యుల ఇళ్ళ ముందు నిరసన తెలిపి వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఇంటి ముందు నిరసన తెలిపి ఎమ్మెల్యే ప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బోయ రవికుమార్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు జి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆశాలకు ఫిక్స్ వేతనం నెలకు 18000 రూపాయలు ఇచ్చేందుకు, స్థానిక శాసనసభ్యులైనా డాక్టర్ వాకిటి శ్రీహరి ఒత్తిడి తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.ఆంజనేయులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, సి ఆర్ గోవిందరాజ్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్ఎన్ రమేష్ సిఐటియు ఆత్మకూరు నాయకులు, గౌరమ్మ యూనియన్ జిల్లా కార్యదర్శి, మహేందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తాలూకా లోని అన్ని గ్రామాల ఆశాలు యశోద కర్ని పి హెచ్ సి అధ్యక్షులు, ఇందిరా అమ్మిన బేగం, శివమ్మ బాలమణి ఉట్కూర్ పీహెచ్ సి పద్మ, అంజమ్మ నర్వ శాంతమ్మ అంజమ్మ మాగనూరు అనురాధ, శాంతమ్మ అమరచింత సుజాత, లక్ష్మి, అనురాధ, వెంకటమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించండి -సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి



**పాలమూరు మేజర్ న్యూస్:** ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కురు మూర్తి డిమాండ్ చేశారు. ఆశాలకు ఫిక్స్ డు వేతనం ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు చేపట్టిన ధర్నాలో ఆయన ప్రసంగించారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రతిపక్ష నాయకుడిగా, పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆశాల సమ్మె టెంట్ లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 18 వేలు ఫిక్స్ వేతనం ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించాలని, ఎమ్మెల్యేలు ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేస్తున్నామన్నారు. పారితోషికాల పేరుతో శ్రమ దోపిడీ చేయడం సరైనది కాదని ఆందోళన వ్యక్తం చేశారు.పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, పదోన్నతులు కల్పించాలని, ప్రమాద బీమా సదుపాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వచ్చే ఫిబ్రవరి బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్ల కు బడ్జెట్ కేటాయించాలని, వెట్టిచాకిరి చేయించుకోవడం మానుకోవాలని, అధికారుల వేధింపులు ఆపాలని, సంబంధం లేని పనులు చెప్పరాదని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్,ఆశా యూనియన్ నాయకులు సౌజన్య, సునీత ,అనురాధ, మంజుల ,భువనేశ్వరితో కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే పిఏ భరత్ కు అందజేశారు.

## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ : ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఆశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ల ముందు ధర్నాలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గంలోని.ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ముందు.ఆశలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆశలకు కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి గారే స్వయంగా ప్రతిపక్ష నాయకుడిగా పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆశాల సమ్మె టెంట్ శిబిరాలకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 18000 ఫిక్స్ వేతనం ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, పారి తోష్కలు , లేని ఏ పనులు చేయించమని, పిఎఫ్ ఈఎస్ఐ అమలు పరుస్తామని, మిగతా డిపార్ట్మెంట్ల మాదిరిగా ప్రమోషన్స్ సౌకర్యాలు కల్పిస్తామని, ప్రమాద బీమా కేంద్ర ప్రభుత్వం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా కలిపి 50 లక్షల ఇన్సూరెన్స్ చేస్తామని, మట్టి ఖర్చులకు 50,000 ఇస్తామని, కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిందని. మేనిఫెస్టోలో పెట్టిందని వాటిని అమలు చేయాలని ఆశలు కోరుతున్నారని గొంతెమ్మ కోరికలు కాదని, వాగ్దానాలు మాత్రమే అమలు పరచాలని వారు కోరుతున్నారన్నారు. ఫిబ్రవరి బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ కేటాయించి 18000 ఫిక్స్ వేతనం, ఇతర డిమాండ్లు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశలతో వెట్టిచాకిరి చేయించుకోవడం మానుకోవాలని, అధికారులు అనవసరమైన పారితోషకాలు లేని. పనులు చేస్తున్నారని అధికారుల వేధింపులు ఆపాలని, సంబంధం లేని పనులు చెప్పరాదని జాబ్ చార్ట్ కూడా లేకుండానే వారికి మెమో లు ఇవ్వడము, బెదిరించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఆశా యూనియన్ నాయకురాళ్లు దేవరకద్ర మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి, బాల సరస్వతి ,మహేశ్వరి.కవిత. జయలక్ష్మి, పుష్పలత, కౌకుంట్ల మండలం, మూసాపేట మండలం గౌరీ, నీలమ్మ, అడ్డాకుల శశికళ కళావతి, హైమావతి, ప్రవళిక , తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం ఎమ్మెల్యే పిఏ గోవర్ధన్ కు వినతి పత్రం. అందజేశామని వారు తెలిపారు.

## విజయవంతమైన ఎమ్మెల్యే ఇంటి ముందు ఆశాల ధర్నా



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఈ అసెంబ్లీ సమావేశంలోని నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి నారాయణపేట నియోజక వర్గం ఎమ్మెల్యే శ్రీమతి చిట్టెం పర్నిక రెడ్డి నివాసం సివిఆర్ భవన్ కు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఉద్దేశించి వారు ప్రసంగిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న ఆశా కార్యకర్తల పనికి తగ్గ వారితోషికం అంటూ అతి తక్కువ వేతనం ఇస్తూ ఆషాలను వెట్టిచాకి గురి చేస్తున్నాయని విమర్శించారు. పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద భీమా వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు పేమెంట్ పోస్టు కనిపించాలని ఏఎన్ఎం ప్రమోషన్లు కల్పించాలని ఏఎన్ఎం పోటి పరీక్షల్లో వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు గత 15 రోజుల సమ్మె హామీలను మరియు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఆశాలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు, మరణించిన ఆశా కార్యకర్తల అంత్యక్రియలు ఖర్చు 50 వేల రూపాయలు సంబంధించిన జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మద్దత్తు తెలిపి మాట్లాడారు. ఆశాల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేందుకు ముందుకు రావాలని కోరారు . సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలన్నారు. అనంతరం ధర్నా దగ్గరికి వచ్చిన నారాయణపేట నియోజకవర్గం చిట్టెం పర్నిక రెడ్డి గారి ప్రతినిది, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ సదాశివ రెడ్డి గారికి వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం అందజేశారు. సదాశివరెడ్డి స్పందిస్తూ సమస్యలన్నీ ఎమ్మెల్యే గారికి దృష్టికి తీసుకొని పోతానని , వేతనం పెంచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకపోవాలని ఎమ్మెల్యేను కోరతానని ఆయన ఆశలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నేతలు అనురాధ,ఉమాదేవి, రాధిక, భాగ్యమ్మ, రేణుక, జ్యోతి మౌనిక, శశికళ, అనురాధ,నాగమణి, రాధిక తదితరులతోపాటు వందమంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజముర్‌లో జి.కె.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామంలో శనివారం నుండి జికెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఫౌండేషన్ చైర్మన్ కొన రాజశేఖర్ తెలిపారు. ఈ పోటీలు విజేతలకు మొదటి బహుమతిగా ఎనిమిది వేల రూపాయలు మరియు షీల్డ్, రెండవ బహుమతిగా 5000. రూపాయలు మరియు షీల్డ్ అందజేస్తామని కావున మండలంలోని వివిధ గ్రామాల్లోని క్రీడాకారులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు.

## తెలంగాణ ఐటి అభివృద్ధికి ఐకాన్ కేటీఆర్

**- తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది గురి చేయాలని చూస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఖబర్దార్**

**- తెలంగాణ ఉద్యమసమయంలో వారికి ఉన్నపదవులు విసిరి కొట్టి రాజీనామా చేసి తెలంగాణను సాధించిన వ్యక్తి కెసిఆర్**

**- తెలంగాణ ఉద్యమకారుడు రుద్రసంద్రం రామలింగం**



**మక్తల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాకముందు ఎన్నో ఆటంకాలు ఎదురైనా సరే వాటిని తట్టుకొని నిలబడి వారికున్న పదవులు తెలంగాణ కన్నా గొప్పవైనవి కాదని పదవులను సైతం విసిరికొట్టి రాజీనామా చేసి తెలంగాణ తీసుకొచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణలో ఐటి రంగాన్ని భారతదేశంలోని నెంబర్ వన్ గా తీర్చిదిద్దిన నాయకుడు కేటీఆర్ అని రామలింగం అన్నారు కెసిఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని గత 15 ఏళ్ల కింద ఉన్న ఐటీ రంగాన్ని మొత్తం కూడా భారత దేశంలోనే ఒక అత్యున్నత స్థానంలో నిలిపిన నిజమైన నాయకుడు కేటీఆర్ హైదరాబాదులో ఐటీ ని పరుగులు పెట్టించిన మంత్రి అని ఆయన గుర్తు చేశారు యువతకు అనేక అవకాశాలు సృష్టించి పెట్టుబడులును తీసుకొచ్చిన నాయకుడు కేటీఆర్ అని అలాంటి కేటీఆర్ ని పట్టుకొని ఈరోజు మీరు చేస్తున్న చిల్లర ప్రయత్నాలకు లొంగే నాయకుడు కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలు మాని తెలంగాణ రైతాంగం పై రైతు రుణమాఫీ పై గురుకులాలపై మీరు ఇచ్చిన హామీలపై కసరత్తు చేసి పేద ప్రజలకు సాయం చేయాలని అన్నారు.అలాగే ఆరోగ్యశ్రీ కింద సేవలు నిలిపివేశారు అని వెంటనే వాటిని కొనసాగించాలని డిమాండ్ చేశారు అధికారంలోకి రాకన్న ముందు అడ్డగోలుగా హామీలు ఇచ్చి నేడు నిట్ట నిలువునా పేద ప్రజల హృదయాలను కొల్లగొడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోవు రోజుల్లో ఇదే తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ మా నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదు అని మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లపై మిమ్మలను ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన హెచ్చరించారు.

## ఊరెళ్తున్నారా... జరభద్రం : ఎస్సై ఎండి.నవీద్



**కృష్ణ మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద పండగల్లో సంక్రాంతి ఒకటి. సంక్రాంతి పండగ వచ్చిందంటే సంబరాలు మామూలుగా ఉండవు. పండగ వేళ ఊళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి పండగ జరుపుకుంటారు. అలాంటి సమయంలో దొంగల బెడద ఎక్కువగా ఉండడంతో వేరే ఊళ్లకు పండగకు వెళ్లే మండల ప్రజలు కాస్త అప్రమత్తంగా జాగ్రత్తలు పాటించాలని ఎస్సై నవీద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా సంక్రాంతి పండగ సందర్భంగా రద్దీగా ఉండే ప్రాంతంలో వృద్ధులు, మహిళల ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు లాకెళ్లడం, మనుషుల దృష్టి మళ్లించి దొంగ లించడం కేటుగాళ్లు చేస్తుంటారని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనుమానిత వ్యక్తులు కదలికలను గమనించి వెంటనే పోలీసులకు ,100 డయల్ చేసి సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

## రిటైర్మెంట్ క్యాలెండర్ ను విడుదల చేయండి

**-పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ బాబు, రమాకాంత్**



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రతీ సంవత్సరం జనవరి నెల నుండి డిసెంబర్ వరకు ఉద్యోగ విరమణ చేసే ఉపాధ్యాయుల వివరాలు త్వరిత గతిన విడుదల చేయాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్ డీఈఓ ప్రవీణ్ కుమార్ కి విజ్ఞప్తి చేసారు. శుక్రవారం జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతి సింగ్, గోనెల శ్రీధర్ ఆధ్వర్యంలో డీఈఓ ప్రవీణ్ కుమార్ ను కలిసి వివిధ సమస్యలపై డీఈఓ తో చర్చించారు. ఇటీవల జరిగిన బదిలీలలో వచ్చిన అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలని, గత మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల మూల్యాంకన విధుల పారితోషికం వెంటనే చెల్లించాలని కోరారు. తదనంతరం పీఆర్టీయూ తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ ను డీఈఓ విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, కెంచె రాఘవేందర్ రాష్ట్ర కార్యదర్శులు ఆనంద్ రెడ్డి, భీమ్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు నాగరాజు, నర్సిములు, ఖదీర్ పాషా, కిరణ్, సురేష్, సోమనాథ్, నవాబుపేట శ్యామ్ సుందర్ రెడ్డి, చెన్నయ్య, శరత్చంద్రా రెడ్డి, నరేందర్, విజయభాస్కర్ రెడ్డి, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, డీఎస్ఓ శ్రీనివాస్, సీఎంఓ బాలయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెంట్‌ను ఉపయోగిద్దాం.. ప్రాణాలను కాపాడుకుందాం : డిటిఓ మానస

**- ద్విచక్ర వాహదారులకు ఉచితంగా హెల్మెట్‌ల పంపిణీ**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్య స్థలాలను చేరుకోవాలని వనపర్తి జిల్లా రోడ్డు రవాణా అధికారి బి మానస ప్రయాణికులకు సూచించారు.. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం శుక్రవారం వనపర్తి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రోడ్డు భద్రత పై ద్విచక్ర వాహనదారులకు డ్రైవర్లకు పలు సూచనలు చేశారు కొత్తకోట వనపర్తి మధ్యలో హెల్మెట్ లు ధరించకుండా ద్విచక్ర వాహనాలను నడుపుతున్న వారికి రోడ్డు భద్రత నిబంధనల పై అవగాహన కల్పించి ఉచితంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల ను పంపిణీ చేశారు. జిల్లా డిటిఓ కార్యాలయం దగ్గర ద్విచక్ర వాహనదారులకు. డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో డిటిఓ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మణ్ నాయక్ స్మారక క్రికెట్ ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోళ్లగుట్ట తాండ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వడ్త్యావత్ భాస్కర్ నాయక్ తమ్ముడైన కీర్తిశేషులు లక్ష్మణ్ నాయక్ జ్ఞాపకార్థం"కోళ్లగుట్ట తాండ లక్ష్మణ్ నాయక్ స్మారక క్రికెట్ టోర్నమెంట్2025"పేరుతో క్రికెట్ పోటీలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్‌లు ప్రారంభించారు. ఈకార్యక్రమ ప్రారంభోత్సవానికి లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కొల్లూరు చందర్ నాయక్,నీల్యా నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ నాయక్,లంబాడా హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు సంతోష్ నాయక్,రేకులచౌడపూర్ శంకర్ నాయక్,జాను నాయక్,కాకర్జల్ సంతోష్ నాయక్,గురుకుంట రాజశేఖర్,లంబాడా హక్కుల పోరాట సమితి మండల ప్రధాన కార్యదర్శి పుట్టోనిపల్లి తాండ మంగేష్ నాయక్,గోపాల్ యాదవ్ నర్సింలు,ప్రకాష్ నాయక్ క్రికెట్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సంగీత నాటక ఆకాడమి అవార్డు గ్రహీతకు సన్మానం



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ సంగీత నృత్య కళాశాల స్పెషల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న రాఘవ రాజ్ భట్ ఇటీవలే కేంద్ర సంగీత నాటక అ కాడమి (కేంద్ర ప్రభుత్వం) అవార్డు ను న్యూ ఢిల్లీ లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అందు కున్న సందర్భంగా కళాశాలలో వారిని కలిసి అభినందనలు తెలిపి శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సన్మానించినట్లుగా నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలరాజు తెలిపారు. కథక్ నృత్యం లో తను చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి అవార్డ్ ఇచ్చిందని అవార్డు గ్రహీత రాఘరాజ్ భట్ తెలిపారు. నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలరాజు, సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు పీ నాగార్జున, జె పాండు, సిబ్బంది ఈశ్వర్, కళాశాల డెవలప్ మెంట్ కమిటీ సభ్యులు రామచేంద్రయ్య, గంగన్న పాల్గొన్నారు.

## ముంపు నిర్వాసితుల అకౌంట్లో డబ్బులు జమ, ఎమ్మెల్యే కు ధన్యవాదములు తెలిపిన లబ్ధిదారులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** పాలమూరు రంగారెడ్డి, ప్రాజెక్టు లో భాగమైన ఏదుల రిసార్వాయర్ లో ముంపునకు గురైన కొంకలపల్లి, బండ రాయి పాకుల గ్రామాలలో పెండింగ్ లో ఉన్న లబ్ధిదారులు కొందరికి 1,88,10,000/- ( కోటి ఏనాబైఎనిమిది లక్షల పది వేలు ) రూపాయలు కౌంట్లో డబ్బులు జమ కావడం జరిగింది. గత ప్రభుత్వంలో ఏదుల సాగునీటి రిజర్వాయర్ నిర్మించేందుకు 2014లో ఇండ్లు, ఆస్తులు కోల్పోవడం జరిగింది. అందుకు నష్టపరిహారం కింద కొందరికి పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించకుండా గ్రామం నుండి ఖాళీ చేస్తే, చేసేదేమీ లేక ముంపు గ్రామాలకు కల్పించిన పునర్వాసం అర్ఆర్అర్ సెంటర్లో తాత్కాలికంగా గుడిసెల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. వారంతా గురువారం తల్పునూర్ విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభించడానికి వచ్చిన ఉప మఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి కొందరి నిర్వహితులకు రావలసిన డబ్బులు పెండింగ్లో ఉందని దృష్టికి తీసుకుపోగా,ఎమ్మెల్యే మేఘ రెడ్డి చొరవతో వెంటనే స్పందించి ప్రాజెక్టు ఉన్నత అధికారులతో మాట్లాడి బాధితుల అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. దీంతో ముంపు గ్రామస్తులు ఎదురుచూస్తున్న అకౌంట్లో డబ్బులు జమ కావడంతో,శుక్రవారం స్థానిక ఎమ్మెల్యేకు, డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలి

**- కోస్గి సిఐ దస్రు నాయక్,ఎస్ ఐ బాల్ రాజ్.**



**కోస్గి మేజర్‌న్యూస్:** సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మి మోసపోవద్దని కోస్గి సిఐ దస్రు నాయక్,కోస్గి ఏస్ ఐ బాల్ రాజ్ లు అన్నారు. శుక్రవారం కోస్గి పట్నంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నారాయణ పేట్ జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు,మహిళల రక్షణ చట్టాల గురించి,షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి తెలుసుకోవాలని తెలిపారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్,పోక్సో,షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దని అన్నారు. సెల్ ఫోన్ వల్ల ఏర్పడే అనార్థాల విద్యార్థులు తెలుసుకో వాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వేంకటేశ్వరి, ఉపాధ్యాయులు గీతలక్ష్మి, సుజాత, వసంత, హేమలత, శ్రీనివాసరావు, రవినాయక్, శశిరేఖ ,శ్రీదేవి, శ్రీధర్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌లో ప్రభుత్వ మహిళా డిగ్రీ,పి.జి కళాశాలలో ప్రెషర్స్ డే వేడుకలు

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ఈ విద్యాసంవత్సరంలో స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పి.జి అటానమస్ కళాశాలలోని పి.జి. కోర్సు లైన జువాలజి, కెమిస్ట్రీ , తెలుగు లలో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థినిలకు ఘన స్వాగతం పలుకుతూ జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రెషర్స్ డే కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది.. ఆట పాటలతో పి.జి విద్యార్థులు అలరించారు. ఈ కార్య క్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్ర ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పీ.జి ప్రథమ సంవత్సర విద్యార్థులను స్వాగతించే రోజు ఆనందంతో నిండి ఉంది, అంటూ వారి ఆశాజనక భవిష్యత్తుకోసం నేను వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అలాగే పి.జి అనంతరం ఉండే రీసెర్చ్ కోర్సులు, ఉద్యోగ. ఉపాధి అవకాశాలపై విస్తతంగా చర్చించారు. వీటిని మీరంతా అందిపుచ్చుకొని భవిష్యత్ లో స్థిరపడాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పి.జి. కో-ఆర్డినేటర్ డాక్టర్.యం. ప్రవీణ్ కుమార్, తెలుగు విభాగాధిపతి డాక్టర్. ఎన్. లక్ష్మీ నరసింహ్మారావు, కెమిస్ట్రీ విభాగాధిపతి అనిత, అధ్యాపకులైన డాక్టర్. హరిబాబు, శ్రీలత, నసీమ్ భాను, అదిబాతాజ్, ప్రభాకర్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రం ఏర్పాటుకు రాత పరీక్షా నిర్వహణ

### - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మీ సేవ కేంద్రం కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో రాత పరీక్ష నిర్వహించగా 11 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపర్డెంట్ శోభ, మీసేవ సూపర్డెంట్ చెన్న కిష్టన్న ఈడియం నరేష్ , ఆర్ ఐ నజీర్ పాల్గొన్నారు.

## పేటలోఉచిత వినికిడి పరీక్ష క్యాంప్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** ప్రధానమంత్రి భారతీయ మెడికల్, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా శనివారం. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 వరకుఉచిత వినికిడి క్యాంపు ఉంటుదని నిర్వాహకులు తెలిపారు క్యాంపులో చెవులు సరిగ్గా వినపడ ని వాళ్ళు పుట్టుకతోనే వినబడని ,మాటలు రాని పిల్లలకు వయసుతో పాటు వినికిడి శక్తి కోల్పోయిన వారికి రెండు రోజులపాటు డా.యం కృష్ణయ్య ఆధ్వర్యంలో అత్యాధునిక పరికరాలతో వినికిడి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కావున పట్టణం తో పాటు జిల్లా లోని అన్ని గ్రామాల వారు సద్వినియోగం చేసుకోవలన్నారు.

## నేడు మక్తల్‌కు ఎంపీ డికె అరుణ రాక



**మక్తల్ మేజర్ న్యూస్ :** నేడు మక్తల్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు చేయుటకు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొంటారని మున్సిపల్ చైర్మన్ పావని మల్లికార్జున్, వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మక్తల్ పురపాలక సంఘం పరిధిలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో 15 కోట్ల రూపాయలతో అమృత్ 2.0 మంచినీటి సరఫరా, మున్సిపాలిటీ పరిధిలోని సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాల అభివృద్ధి పనుల శంకుస్థాపన, దండు గ్రామములో ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవ చేయనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంల, వార్డు సభ్యులు ఈసరి కౌసల్య, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారం దర్శనం చేసుకున్న, ఎమ్మెల్యే దంపతులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల కేంద్రం నందు గల శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవాలయం నందు శుక్రవారం ఉదయం 04:30 గంటలకు వైకుంఠ ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారం దర్శనం మోక్షం మార్గం సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వైకుంఠ ఉత్తర ద్వారా దర్శనంను దర్శించుకోవడం జరిగింది. వైకుంఠ ఉత్తర ద్వారం దర్శనం సందర్భంగా ఆలయంలో వివిధ మండలాల, గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజా గౌడ్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మరియు యాపర్ల రామ్ రెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మం, గౌని యుగంధర్ రెడ్డి, డి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే దంపతులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కలియుగ వైకుంఠ దైవమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆయన సతీమణి మాధవి, కుమారుడు కృష్ణవంశీధర్ రెడ్డిలతో కలిసి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. కల్వకుర్తి నియోజవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులు దిగ్విజయంగా సాగాలని స్వామివారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఆరు-తడి పంటలపై స్ప్రేయింగ్ డ్రోన్ పై అవగాహన సదస్సు

## - సౌ అండ్ రీప్ ఆగ్రో కంపెనీ ఆపరేషన్ హెడ్ మురళిధర్ రావ్









**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** రైతులకు వరిలో అరుతడి వ్యవసాయం డ్రోన్ స్ప్రేయింగ్ వాడుక పద్ధతుల గురించి ఉపయోగాల గురించి, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సౌ అండ్ రీప్ అగ్రో కంపెనీ ఆధ్వర్యంలో యూఎవి స్ప్రేయింగ్ డ్రోన్ వారితో కలసి మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం, నంచర్ల గ్రామంలో (యుఎవి) డ్రోన్ స్ప్రేయింగ్ తదితర ఆరు- తడి పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సౌ అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆపరేషన్ హెడ్ మురళీధర్ రావు పాల్గొని, రైతులకు వరి పంటలో మిథేన్ అనే విష వాయువు, సల్ఫర్ డయాక్సైడ్ గూర్చి తెలియజేస్తూ, దానిని తగ్గించేందుకు రైతులందరు ఆరు-తడి పద్ధతి ద్వారా వ్యవసాయం చెయ్యాలని, దానివల్ల రైతులకు నీరు ఆదా, తెగుళ్ల, వేరు కుళ్ళు తెగుళ్ల తగ్గడం, భూసారం, దిగుబడి పెరగడం,అదే విదంగా డ్రోన్ వాడకం వల్ల కలిగే లాభం, రైతులకు తక్కువ ఖర్చు తో డ్రోన్ సపోర్ట్ చేపిస్తున్నాము కావున అందరు అవకాశాన్ని ఉపయోగించుకోవాలి అని తెలిపారు. డ్రోన్ వల్ల వివిధ లాభాల గూర్చి కూడా ఆయన వివరించారు. అదేవిదంగా కార్యక్రమంలో డ్రోన్ యు వి ఎ -టెక్ కంపెనీ వైస్-ప్రెసిడెంట్ మనోహర్ మాట్లాడుతూ వరిలో రైతులు ఎరువు వాడకం, ఫెస్టిసైడ్ వాడకం వల్ల వచ్చే కూలీల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రైతులకు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పని ముట్లు వాడకం ఎంతో ఉపయోగం, కావున రైతులకు తక్కువ ఖర్చు, తక్కువ శ్రమతో,స్ప్రేయింగ్ డ్రోన్ తో ఫర్టిలైజర్ స్ప్రే చేసుకొని, శ్రమ-ఖర్చు అదా చేసుకోండి అని తెలియజేయడం జరిగింది. ఈ అవకాశం సౌ అండ్ రీప్ కంపెనీ తో కలసి పని చేస్తున్న రైతుల పనిచేయ్యాడనికి ముందుకు వచ్చాము కావున రైతులందరు ఈ అవకాశం వాడుకుంటారు అని ఆశిస్తున్నాము. అంజమ్మ మాట్లాడుతూ మీథెన్ విష వాయువు, సల్ఫర్ డయాక్సైడ్ ,వాయు తగ్గించే ఉద్దేశ్యంతో రైతులకు ఆరు-తడి వ్యవసాయం గురించి రైతుల దగ్గరకు ఎగ్జిక్యూటివ్స్ అందరు మీ పొలంలోకి వచ్చి మీకు ఆరు-తడి వ్యవసాయం పైన తగిన సలహా-సూచనలు ఇవ్వడం జరుగుతుంది. మీకు వరి పొలంలో ఏదైనా సందేహాలుంటే సౌ అండ్ రీప్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ తో మమల్ని సంప్రదిస్తే సంబంధింత అధికారులతో చర్చించి సూచనలు చేయడం జరుగుతుంది అని తెలియజేసారు. మాజీ ఎమ్ పి టి సి జనార్ధన్ మాట్లాడుతూ సౌ అండ్ రీప్ కంపెనీ వారు మన గ్రామానికి వచ్చి వరి లో ఆరు-తడి పద్ధతులు తెలియజేసి, పరివేక్షించడం చాలా సంతోషం కావున రైతులందరు వారు చెప్పే విషయాన్ని విని పాటించాలని, కంపెనీ వారికి సహకరించాలని కోరుకుంటున్నాను. జిల్లా కిసాన్ ప్రెసిడెంట్ ఎండీ. గౌస్ మాట్లాడుతూ మా గ్రామని ఏన్నుకొని, మా ఊరి రైతులకు ఆరు-తడి వ్యవసాయం పై అవగాహన కలిస్తూ ప్రోత్సహిస్తునందుకు మేము చాలా సంతోషిస్తున్నాము. రైతులందరు కంపెనీ వారు చెప్పిన విధానాన్ని పాటించాలని తెలియజేసారు. హైద్రాబాద్‌లో వ్యవసాయం స్ప్రేయింగ్ డ్రోన్ వాడుక పద్దతి ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి అని మురళిదర్ రావు తెలిపారు. గండ్వీడ్ మహమ్మదాబాద్ మండలం రైతులు నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపాల్ రెడ్డి, గ్రామా రైతులు, సౌ అండ్ రీప్ కంపెనీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లు వశిష్ట కుమార్, వెంకటరమణ, మండల ఇంచార్జి రాము, హేమంత్, మరియు ఎగ్జిక్యూటివ్‌లు, రైతులు పాల్గొన్నారు.

## బిసి పొలిటికల్ జెఏసి ఫిర్యాదులపై ప్రారంభమైన విచారణ : హాజరైన రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇటీవల ఎక్సైజ్ అధికారులపై బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగందర్ గౌడ్ చేసిన అవినీతి ఆరోపణలపై ఎక్సైజ్ శాఖ విచారణ కమిటీ వేసింది. శుక్రవారం జాయింట్ డైరెక్టర్ శశిధర్ రెడ్డి , అసిస్టెంట్ సెక్రెటరీ నాగలక్ష్మి నేతృత్వంలో జరిగిన విచారణకు రాచాల యుగందర్ గౌడ్ హాజరయ్యారు.హైదరాబాద్ నాంపల్లి లోని ఆబ్కారీ శాఖ కార్యాలయంలో కమిటీ ముందు విచారణకు హాజరైన అనంతరం రాచాల మాట్లాడుతూ... ఎక్సైజ్ కార్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్ సయ్యద్ ఒమర్ అలీ , వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా పని చేసిన ప్రభు వినయ్ లపై తాను చేసిన ఫిర్యాదులపై విచారణ జరిగినట్లు తెలిపారు. తాము చేసిన ఫిర్యాదులపై ఆధారాలతో సహా కమిటీకి అందజేసినట్లు వివరించారు. 20 ఏళ్లకు పైగా ఒకేచోట విధులు నిర్వహిస్తూ... ఆఫీస్ సూపరింటెండెంట్ సయ్యద్ ఒమర్ అలీ సీనియారిటీ లిస్టులో తనకు అనుకూలంగా ఉన్నవారి పేర్లను సిఫార్సు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని రాచాల ఆరోపించారు.అలాగే ఇటీవలే సస్పెండ్ అయిన వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ డేట్ ఆఫ్ బర్త్ ను 1964 కు బదులు 1969 మార్చుకొని ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించారని, దీనికి ఒమర్ సహకరించారని తెలిపారు. అవినీతి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని , ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేయాలని రాచాల ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 15 న తదుపరి విచారణను హాజరు కావాలని అధికారులు కోరినట్లు రాచాల వివరించారు.

## స్నేహ ఆసుపత్రి ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూపింగ్ క్యాంప్ విజయవంతం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్ :** స్వామి వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఏకాగ్రతను, జీవన విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందని స్నేహ హాస్పిటల్ అధినేత డాక్టర్. డి .మదన్ మోహన్ రెడ్డి అన్నారు. స్వామి శ్రీ వివేకానంద జయంతి వారోత్సవాల సందర్భంగా స్నేహ హాస్పిటల్ మరియు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించిన బ్లడ్ గ్రూప్ క్యాంప్ నిర్వహించి అనంతరం క్యాంపులో 120 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి బ్లడ్ గ్రూప్ కార్డులను అందజేశారు.అదే విధంగా శ్రీసాయి కళాశాలలో దాదాపుగా 200 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ సేకరించి వారి కి కూడా కార్థులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా అధ్యక్షుడు నరేష్,జిల్లా కార్యదర్శి చరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి .డి. సునీత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు అదేవిదంగా శ్రీసాయి కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ కలశాల సిబ్బంది పాల్గొన్నారు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్

గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757